ANDHRA JYOTI, Vijayawada. Regd. NO. H 543 ఉదయం 12231 ★★ Telephone: 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. వ.పై.	పోస్టుద్వారా రు. వ.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ.2.

సంపుటి 7 :: సంచిక 177 | విజయవాడ, డిసెంబర్ 28 1956 బుధవారం | 6 పేజీలు :: 10 పైసలు

"మేషసింహ భ్రాంతి"

లండన్, డిసెంబర్ 27— కొందరు సైనికులు ఒక కాల్వగట్టు పై వెడుతుండగా, వారి సార్జెంటు అకస్మాత్తుగా అక్కడవున్న పొదవైపు చూపుతూ "సింహం, సింహం" అని అరిచాడు. అంతేముందు? ఆ వీరులందరు కాళ్లకు బుద్ధి చెప్పారు. ఈ గల్లంతుకు ఆ పొదలో నుంచి సింహం రానే వచ్చింది. ఆ సింహం - ఒక మునలిమేక! సైనికుల "అప్రమత్తత"ను పరీక్షించడానికి అలా అరిచానని సార్జెంటు తర్వాత చెప్పాడు.

పంజాబు - హరియానా సమస్యలు

ప్రధాని తీర్పును పాటించే షరతుపైనే మధ్యవర్తిత్వం

ఎన్నికలముందు ఆమె తన నిర్ణయాన్ని ప్రకటించడం సాధ్యం కాకపోవచ్చునట

చండీఘర్‌తోసహా అపరిష్కృతంగావున్న అన్ని అంశాలను ఆమె పరిశీలించగలరట

సంత్ ఫతేసింగ్ దీక్ష విరమణ సందర్భంలో జరిగిన ప్రకటనపై అధికార ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 27—

పంజాబు, హరియానాల మధ్య ఇంకా అపరిష్కృతంగా వున్న సమస్యల విషయంలో తన తీర్పును ఉభయ రాష్ట్రాల ప్రభుత్వాలు, అకాలీ పార్టీ ఎట్టి షరతులు లేకుండా ఆమోదించే పద్ధతిపైనే ఈ విషయంలో మధ్యవర్తిత్వానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అంగీకరించినట్టు అధికార ప్రతినిధి నిన్న వివరించారు.

తమ ఉభయ రాష్ట్రాల మధ్య ఇంకా అపరిష్కృతంగా వున్న సమస్యలపై ప్రధాని మధ్యవర్తిత్వం వహించాలని పంజాబు, హరియానాల ముఖ్యమంత్రులు నిన్న అంగీకరించారు.

ఢిల్లీలో అధికార ప్రతినిధి ఒకరు నిన్న రాత్రి ఈ విషయాన్ని వివరిస్తూ ప్రధాని మధ్యవర్తిత్వం నెరపే అంశాలు చండీఘర్‌తోసహా అపరిష్కృత సమస్యలన్నీ పుడగలవన్నారు.

ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రులు అంగీకరించిన ప్రత్యేక గవర్నర్ వి యా మ క ం. విడిగా హైకోర్టుల ఏర్పాటు మినహాయిస్తే మిగిలిన సమస్యలన్నీ ప్రధాని పరిశీలనకు రాగలవు.

ప్రధాని తీర్పునే ఎట్టి షరతులు లేకుండా, తుది నిర్ణయంగా ఉభయరాష్ట్రాల ప్రభుత్వాలు అకాలీ పార్టీ అంగీకరించాలి.

ఇలా మధ్యవర్తిత్వం నెరపడానికి ప్రధాని మొగ్గు ఇష్టపడలేదని తెలుస్తున్నది.

అయితే ముఖ్యమంత్రులిద్దరూ ఇలా కోరతున్నందున ఆమెకు ఇందుకు అంగీకరించాలని పట్టు చెప్పడం జరిగింది.

ఆమె తనకు కలిసిన వ్యక్తిత్వంని వదలకుండా వుండడానికి ముఖ్యమంత్రులు అంగీకరించారు.

ప్రధాని తన తీర్పును ప్రకటించడానికి కాలపరిమితి ఏదీ లేదని తెలుస్తున్నది.

ఇప్పటికే కీలకమైన సమస్య అని జాగ్రత్తగా పరిశీలించవలసి వున్నదని గుర్తించినందున జనరల్ ఎన్నికల ముందు ప్రధాని తన నిర్ణయాన్ని ప్రకటించడం సాధ్యం కాకపోవచ్చు.

సంత్ ఫతేసింగ్ నిరాహారదీక్ష విరమించి నందుకు, అతన, అయన సహచరులు అల్మాహతి సంకల్పాన్ని మానుకున్నందుకు ప్రభుత్వ వర్గాలవారు విశ్వాసాన్ని హర్షం ప్రకటించారు.

(మిగతా 3 వ పేజీలో)

హెరాల్డ్ విల్సన్

త్వరలో ఇండియా పర్యటన

న్యూయార్క్, డిసెంబర్ 27 —ప్రధాని హెరాల్డ్ విల్సన్ ఇండియా, పాకిస్తాన్, మలేసియాలలో పర్యటించాలని యోచించడం కొన్ని కామన్వెల్త్ రాజ్యాలలోగల అభిప్రాయ భేదాల పరిష్కారానికేనని "న్యూస్ వీక్" మాగజైన్ మొన్నటి సంచికలో వివరించింది.

విల్సన్ ప్రభుత్వంలో ఎంతో కాలంగా అనుకొంటూ వస్తున్న ఇండియా పర్యటన పూర్తి అయ్యాక, తరువాత పాకిస్తాన్ అక్కడ నుంచి మలేసియా వెళతారు.

అధికార భాషగా తెలుగు వినియోగం

తేదీ నిర్ణయిస్తూ త్వరలోనే ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 27 —

తెలుగును అధికార భాషగా అమలుకు తీసుకురావడానికి తేదీ నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో గెజెట్ ప్రకటన చేయనున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

అధికార భాషా చట్టాన్ని అమలుపరిచి ప్రమాణాలుగల పదజాలాన్ని ఉపయోగించి ఇలా గెజెట్‌లో ప్రకటన జారీచేసే చట్టం "తెలుగు భాష" అధికార ఉత్తర ప్రత్యుత్తరములకు వినియోగించడమే అంశాలు చదివి తెలుసుకోవలసి వుంటుంది.

ప్రభుత్వం ఇలా ప్రకటన చేయడంతో అన్ని స్థానిక సంస్థలు, కొన్ని ప్రభుత్వశాఖలలోను, స్థానికసంస్థలవారు తెలుగును అధికార భాషగా అమలు జరపవలసి వుంటుంది. ప్రస్తావనకు వచ్చిన అంశాలు ఇరవైగంటల దన్నమాట.

ప్రభుత్వశాఖలలో వినియోగం విషయం త్వరలో 560 తెలుగు టైపురైటర్లు ఇక్కడకు చేరగలవని తెలుస్తున్నాడు. ఇవ్వని నాలుగు మూసాలలో తెలుగు టైపిస్టులకు శిక్షణ విద్యాలయాలు కూడా ఏర్పరచవలసి వుంటుంది.

జిల్లాలలోని జిల్లా కార్యాలయాలలో పనిచేసే వారికంటే కూడా ఇందుకు సిద్ధంగా వున్నవారిని ఎన్నుకోవలసి వుంటుంది.

కాని ఇందుకు విడిగా ఒక కమిషన్‌గాని, కార్యదర్శిగాని ఏర్పాటుచేయాలని తలపెడతారు.

అయితే మహారాష్ట్రలోను, మరికొన్ని రాష్ట్రాలలోను జరిగినట్లు అధికార భాషా సంఘాన్ని నియమించే విషయమై ప్రభుత్వం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు.

దీనికి హెచ్చుగా డబ్బు ఖర్చుకాగలదు. త్వరలోనే ఒక నిర్ణయం ఆమోదించగలదని తెలుస్తున్నారు.

ఇండియాకు ఆహారధాన్యాల సరఫరా

అంతర్జాతీయ సహాయసంఘం ఏర్పాటు చేయించడానికి అమెరికా కృషి

వాషింగ్టన్, డిసెంబర్ 27—

ఇండియాకు ఆహార ధాన్యాల సరఫరా త్వరితంగా జరిగేటట్టు చూడడానికి ఒక ప్రణాళిక అంతర్జాతీయ సహాయక సంఘాన్ని ఏర్పాటుచేయనున్నట్టు నిన్న ఇక్కడ ప్రకటించారు.

ప్రపంచ ఆహార, జీవన పరిస్థితుల సంఘం పేర ఏర్పాటయ్యే ఈ సంఘంలో ప్రభుత్వాధికారులు కూడా వుంటారు.

న్యూయార్కులో చెందిన డెమోక్రాటిక్ కాంగ్రెసు వాది రిచర్డ్ ఎల్. ఒట్టింగర్‌తో పరిపాలన వారాహిందు పాల్ హాఫ్మన్ ఈ విషయాన్ని వెల్లడించారు. రిచర్డ్‌కూడా ఈ సంఘంలో చేరనున్నారు.

ఈ సంఘానికి స్కాటిష్ వ్యవసాయ దారుడు బాన్ బాయిడ్ అధ్యక్షుడుగా వుంటారు. క్వేకర్ శ్రీ జాడీ క్లిక్మన్ నిర్వహణా కార్యదర్శిగా పని చేస్తారు.

యోగిరాజ్ సూర్యదేవ్

దీక్ష విరమణ

చండీఘర్, డిసెంబర్ 27 — యోగిరాజ్ సూర్యదేవ్ నేటితో 8.34 పరిపాటి తన నిరశన దీక్షను విరమించారు. నిన్న 11 రోజులుగా ఈ దీక్ష కొనసాగిస్తున్నాడు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షపదవి

శ్రీ నరసింహం చేస్వీకరణ

హైదరాబాద్, డిసెంబర్ 27 — రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ అధ్యక్షత పదవి బాధ్యతలను శ్రీ నరసింహం నిన్న స్వీకరించారు.

ప్రణాళికాశాఖ కార్యదర్శి పదవి నుంచి శ్రీ నరసింహం, రిటయిరయిన తరువాత పుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ పదవిని కొద్దినెలల క్రితమే వదలి వేశారు. మూడు నెలల నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా సలహాదారుగా అనుపదవి చేస్తున్నారు.

రెండు పదవులతోపాటు శ్రీ నరసింహం విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్ష పదవిని కొనసాగిస్తారు.

"పిట్టకొంచెం...."

"కాంగ్రెసును ఓడించడమే మా లక్ష్యం" --- కమ్యూనిస్టు

అతివాదవర్గం నాయకుడు శ్రీ సుందరయ్య ప్రకటన

కొత్తగూడెం థర్మల్ విద్యుత్కేంద్రం కార్మికుల సమ్మె

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 27—కొత్తగూడెం థర్మల్ విద్యుత్కేంద్రం కార్మికులు 1460 మంది వేతనాలు పెంచి తొలగించబడిన నలుగురు కార్మికులను తిరిగి పనిలో చేర్చుకొనాలని కోరుతూ నిన్నటినుంచి సమ్మె చేస్తున్నారు.

వేతనాలను పెంచాలని, కార్మిక చట్టాల ప్రకారం సెలవు దినాలు కూడా వారు కోరుతున్నట్టు అధికారిత్యా వర్తమానం చేరింది.

కార్మిక సంఘం ప్రతినిధులు కొంత మంది నిరశనదీక్ష జరుపుతున్నట్టు కూడా ఆ వర్తమానం తెలియచేసింది.

సంత్‌కు ప్రభుత్వం ఇచ్చిన హామీలు

వ్యాఖ్యానించడానికి స్పీకర్ శ్రీ హుకుమ్‌సింగ్ నిరాకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 27 — అకాలీదళ ప్రభుత్వం ఇస్తున్నట్టు చెప్పబడుతున్న హామీలపై జయదేవ విన్నాపాయాలపై వ్యాఖ్యానించడానికి లోకసభ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ నేడు నిరాకరించారు.

సర్దార్ హుకుంసింగ్ అమృతసర్‌లో అకాలీదళ నాయకుడు సంత్, ఆయన అనుయాయులకు చండీఘర్ భాషావంగర్ ప్రాజెక్టు మినహా పంజాబ్, హర్యానాల పరిధిలో నివసించే ఒక కమిటీ లేక కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పరుస్తుందని తెలిపారు.

చండీఘర్ పంజాబ్‌కు వెళ్లగలదని శ్రీ హుకుంసింగ్ అకాలీలకు తెలియజేసినట్టు కొన్ని పత్రికల వార్తలు కూడా ప్రచురించాయి.

పిటిఐ ప్రతినిధి శ్రీ హుకుంసింగ్‌ను ఈ వందల్లోరో కలవగా అస్సాం నుంచి ప్రధాని తిరుగువరం కోసం ఇదివరకే పేచీ పెట్టినట్టు ఆయనను కలిసే వరకు తాను ఈ విషయంపై ఏమీ చెప్పదలచడం లేదన్నారు.

కోయంబత్తూరుచెరకు పరిశోధనా సంస్థ

పి. ఎల్. 480 ఒప్పందం కింద నిధుల కేటాయింపును అంగీకారం

కోయంబత్తూరు, డిసెంబరు 27— కోయంబత్తూర్‌లో చెరకు పరిశోధన సంస్థకు పి ఎల్. 480 ఒప్పందం క్రింద నిధులను కేటాయించే ప్రతిపాదనకు ఇండియా ప్రభుత్వం, అమెరికా అధికారులు సూత్రప్రాయంగా ఆమోదించారు.

తెగుళ్లను నిరోధించి తట్టుకొనగలిగే రకం చెరకు పరిశోధన ఈ నిధుల వినియోగిస్తారు.

తరుణాలను పరస్పర లాభదాయకంగా వుండేటట్టు ఈ పరిశోధన జరుగగలదని ఆ సంస్థ డైరెక్టర్ తెలియజేశారు.

అస్సాంలోని కొండ ప్రాంతాల సమస్య

వచ్చేనెల సంప్రతింపులకు ప్రధాని ఆహ్వానం

షిల్లాంగ్, డిసెంబర్ 27—

అస్సాంలోని కొండ ప్రాంతాలతో ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పరచడాన్ని ప్రతిపాదనపై సంప్రతింపులు జరపడానికి వచ్చేనెల ఢిల్లీ రావలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అఖిలపక్ష కొండ నాయకుల సభ ప్రతినిధులను ఆహ్వానించారు.

నేటి ఉదయం ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చిన ప్రధాని రాజధానిలో కొండ నాయకులతో సమావేశమై ప్రతిపాదనపై చర్చించారు. తొలుత అఖిలపక్ష కొండనాయకుల సభ ఏర్పరచిన స్వాగతసభలో పాల్గొన్నారు. ఆ సభలో ప్రసంగించారు.

ఢిల్లీకి వెళ్లేముందు తాత్కాలిక రాజధాని వున్న పత్రికలవారితో మాట్లాడుతూ పరోక్షంగా కొండవాసులతో సంప్రతించడం వల్ల అస్సాంలోని కొండప్రాంతాల సమస్య పరిష్కారానికి సన్నిహితం కావచ్చునని తమ అభిప్రాయపడినారు.

చర్చల ద్వారా అస్సాంలోని కొండ ప్రజల ఆకాంక్షలను తృప్తిపరచడానికి మార్గాలను అన్వేషించవచ్చని వారిని సంతృప్తిపరచడానికి అస్సాంలోని విస్తృత స్వయంప్రతిపత్తి నిర్మాణం అవసరమని ప్రధాని అన్నారు.

కొండ ప్రాంతాల సమస్యపై పరోక్షంగా చర్చలకు ప్రధాని ఆహ్వానించడంపై అఖిలపక్ష కొండ నాయకుల ప్రతినిధి ఒకరు పత్రికా విలేకరులతో వ్యాఖ్యానిస్తూ తాము ప్రధాని ఆహ్వానాన్ని అంగీకరించడంగాని, తిరస్కరించడంగాని చేయలేదని లేదు ఈ ప్రతిపాదనను పరిశీలించడానికి పక్ష కార్యవర్గం సమావేశమవుతుందని, ఢిల్లీకి వెళ్ళేదీ లేదీ ఆ సమావేశంలో నిర్ణయిస్తామని తెలిపారు.

అస్సాం గవర్నర్ శ్రీ విష్ణురామోయ్ పాత్ర, సైనిక అధికారులు ప్రధానికి విమాన్రయంలో వీడ్కోలు చెప్పారు. ప్రధాని నేడు హైదరాబాద్‌లో గౌహతి అస్సాం ముఖ్యమంత్రి వెళ్లారు.

తూర్పులేక పడమర అయినా
ఉత్తరము లేక దక్షిణము అయినా



PANAMA
पनामा
పనామా
பனாமா
ಪನಾಮಾ
പനാമ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
پنامہ
పనామా సిగరెట్

తూర్పులేక పడమర అయినా, ఉత్తరము లేక దక్షిణము అయినా, మీ రెక్కడికి వెళ్ళినా, పనామా యొక్క పెరుగుతున్న ప్రజాదరణ మీకు విశదమవుతుంది. ఎక్కడైనా, ఒక ప్యాకెట్ కొని చూడండి. పనామా తన పేరుకి తగ్గట్టు వుంటుందని నిస్సంశయంగా మీకు తెలుస్తుంది.

గార్డన్ టాబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
కోయంబత్తూరు.
భారతదేశమంతటా ఇట్టి పరిశ్రమకు ఏకైక స్వతంత్ర సంస్థ.

లోకంతీరు

"పోటీ చెయ్యకపోవడానికి నేనేమైనా గవర్నరుగా వెడుతున్నానా? రాయబారిగా వెడుతున్నానా?"

1966 డిసెంబర్ 28 బుధవారము
శ్రీ పరాభవనామ సంవత్సర
మార్గశిర బహుళ పాడ్యమి
పాడ్యమి: రా 10.36 అనురాధ: మ 1.40
వర్జ్యం: రా 1.33 నుండి 3.03 వరకు

1966 డిసెంబర్ 29 గురువారము
శ్రీ పరాభవనామ సంవత్సర
మార్గశిర బహుళ విదియ
విదియ: రా 9.35 పూర్వాషాఢ: మ 1.28
వర్జ్యం: రా 8.25 నుండి 9.58 వరకు

అంతర్జ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

శుభాంతం

సర్దార్ ఫతేసింగ్ నిరాశాపరిదీక్షను, ఆత్మాహుతి సంకల్పాన్ని విరమించడంతో గుండెలపై కుంపటి తొలగినట్లుగా మొత్తం దేశం నుంచీ మన్నుస్తోంది. ఈ శుభ పరిణామానికి ఫతేసింగ్‌కు, ఈ సమస్యపై ఆ కుటుంబం, కేంద్ర ప్రభుత్వానికి మధ్య రాయబారం నడిపిన సర్దార్ హుకుంసింగ్‌ను అభినందించాలి.

లోకసభ స్పీకరు హుకుం సింగ్ ఢిల్లీ నుంచి తెచ్చిన కొన్ని ప్రతిపాదనలను ఫతేసింగ్ అంగీకరించడంతో ఈ శుభ పరిణామం సిద్ధించింది. వీటిలో ఒక ప్రతిపాదన పాతదే. పంజాబు, హర్యానాలకు ఉమ్మడి సంబంధాలు కొనసాగరాదన్నది ఫతేసింగ్ షరతులలో ఒకటి. దీనికి కేంద్ర ప్రభుత్వం ఫతేసింగ్ తీర్పుకు ముందే తన సుముఖతను వ్యక్తం చేసింది.

పోతే ఫతేసింగ్ పెట్టిన మిగిలిన షరతులే తీవ్ర వివాదగ్రస్తమైనవి. చండీఘర్‌ను, భాక్రా నంగల్ ప్రాజెక్టును పంజాబులో కలిపివేయాలని ఆయన కోరుతున్నాడు. అంతే కాదు; హర్యానాలోవున్న కొన్ని పంజాబీ భాషా ప్రాంతాలను కూడా తమ రాష్ట్రంలో చేర్చాలని ఆయన కోరుతున్నాడు. ఒకసారి పరిష్కారమై పోయిన ఈ సమస్యలను ఆయన తిరగ దోడడం రెండు రాష్ట్రాల మధ్య సహోద్యమకు దోహదకరం కాబోదని కేంద్రం ఈ షరతులను నిరాకరించింది.

ఇప్పుడు ఫతేసింగ్, ఆయన అనుయాయుల ఆత్మాహుతి ప్రయత్నాన్ని నివారించడానికై కేంద్ర ప్రభుత్వం కొంత సమరసవైఖరిని అవలంబించినట్టు తోస్తున్నది. అమృత్‌సర్‌లో శ్రీ హుకుంసింగ్ చేసిన ప్రకటనను బట్టి చండీఘర్, భాక్రానంగల్ ప్రాజెక్టుల భవితవ్యాన్ని ప్రధాని తీర్పుకు అప్పగించాలన్న ప్రతిపాదనను ఫతేసింగ్ అంగీకరించారు. పంజాబీ భాషా ప్రాంతాల భవితవ్యాన్ని తేల్చడానికి మరొక కమిషన్‌ను నియమించడానికి కూడా కేంద్రం అంగీకరించినట్టు తెలుస్తున్నది.

"తెలుస్తున్నది" అని ఎందుకు అనవలసి వస్తున్నదంటే, ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు అధికారికంగా ఎట్టి ప్రకటన చేయలేదు. ప్రతిపాదనలన్నీ మొదటగా అమృత్‌సర్‌లో శ్రీ హుకుంసింగ్ ప్రకటనను బట్టి మాత్రమే తెలియవచ్చాయి. న్యూఢిల్లీలో అధికార ప్రతినిధి ఒకరు చేసిన ప్రకటనకూడా విస్పష్టంగా లేదు. గవర్నర్లకు హైకోర్టులకు సంబంధించిన ఏర్పాట్లను మినహాయించి, మిగతా వివాదాస్పక విషయాలన్నీ ప్రధాని తీర్పుకు వదలిపెట్టాని మాత్రమే అధికార ప్రతినిధి వెల్లడించారు. హర్యానాలోని పంజాబీ భాషాప్రాంతాలకోసం వేరుగా కమిషన్‌ను నియమిస్తారో, లేదో స్పష్టం కాలేదు. ఏమైనా ఈ సమస్యలన్నిటిపై కేంద్రం ఒక విస్పష్ట ప్రకటన చేసేవరకు వేచి చూడవలసిందే. ఈ లోగా శ్రీ హుకుంసింగ్ తొందరపడి చండీఘర్, భాక్రానంగల్ ప్రాజెక్టులు పంజాబులోనివేనని ప్రకటించడం భావ్యంగా లేదని చెప్పకతప్పదు.

చండీఘర్ ఏ రాష్ట్రానికి వెళ్ళినా రెండవ దానికి వేరే రాజధాని నిర్మించుకోవడం ప్రయాసతో కూడినదైనా అసాధ్యం కాదు. కేంద్ర ప్రభుత్వం ధనసహాయం చేస్తే కొంత కాలం తర్వాత మరొక రాజధాని నిర్మించుకోవచ్చు. కాని, భాక్రానంగల్ ప్రాజెక్టు అటువంటిది కాదు. అది ఉమ్మడి పంజాబు రాష్ట్రమంతటికి ఉపయోగపడడానికై నిర్మించుకున్నట్టిది. పంజాబు విభక్తమైనా, రెండు రాష్ట్రాలకు అది వినియోగపడవలసినట్టిది. దానిపై ఏ ఒక రాష్ట్రానికి ఆధిపత్యం ఇచ్చినా, ఇదుకు రెండవ రాష్ట్రం అంగీకరించినా, ముప్పొందు వివాదాలు, స్పర్థలు తప్పవు. ఒక రాష్ట్రం తన అన్యాయం చేస్తున్నదని రెండవ రాష్ట్రం బాధపడక తప్పదు. అందుచేత ఆ ప్రాజెక్టుపై ఉభయులకు అధిపత్యాన్ని కొనసాగించడమే అన్నివిధాలా శ్రేయస్కరం.

ఏమైనా, ప్రస్తుతానికి ఈ సమస్య ఒక విధంగా పరిష్కారం కావడం ముదావహం. ప్రధాని తీర్పు ఏ విధంగా వుండబోతుందో, ఆ తీర్పు ఎన్నాళ్ళు పదుగుతుందో తెలియదు. చండీఘర్ కేంద్ర పాలనలో వున్నది కనుక దానిపై నిర్ణయాన్ని తిరగదోడడానికి తిరిగి రాజ్యాంగాన్ని సవరించాలి. త్వరలో ఎన్నికలు జరుగనున్నందున ఈ కొద్ది వ్యవధిలో ఇంత పెద్ద సమస్యలపై తీర్పు చెప్పడానికి ప్రధాని ఇష్టపడకపోవచ్చుకూడా. ఇప్పుడు పనిచేస్తున్నది జాదావు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేది కనుక, అది ఎట్టి నిర్ణయాలు చేయడం భావ్యం కాబోదు.

ఈ విషయాలన్నీ తెలిసే సంత్ ఫతేసింగ్ కేంద్ర ప్రతిపాదనలను ఆమోదించినట్టు, ఆత్మాహుతిని విరమించినట్టు భావించాలి. ప్రధాని తీర్పుకు గడువు పెట్టడమే ఆయన దీక్షా విరమణ కోరుతుంటే, అది ఆయన విజ్ఞతకే సూచిస్తుంది. అయితే, ఈ మాత్రం భాగ్యానికి ఆయన ఇంతగా ఆర్భాటం చేయడం, దేశాన్ని సమయం కాని సమయంలో వృథాగా ఉద్రిక్తం చేయడం పూర్తిగా అనుచితమని చెప్పక తప్పదు. ఇప్పుడాయన అంగీకరించిన ప్రతిపాదనలు ఆత్మాహుతి బెదిరింపు లేకుండానే, సామాన్య పూర్వమైన సంభాషణలద్వారానే జరిగి వుండేవి కావా?

ఇక ఫతేసింగ్‌కు పోటీగా దీక్ష సాగిస్తున్న యోగిరాజ్ సూర్యదేవ్‌గారి సమస్య ఒకటి వున్నది. కేంద్రం ప్రతిపాదనలు ఆయనను విభ్రాంత పరచినట్టు. ఏదో చేయగలనని ఆయన బెదిరిస్తున్నారు. ఈ బెదిరింపులు—అని చేస్తున్న వ్యక్తులు ఎంత ప్రముఖులైనా కావచ్చు—ప్రజలకు జుగుప్సాకరంగా, సహనానికి పరీక్షగా తయారైనాయి. వాటికి స్వస్తి చెప్పించడం ఎంతైనా అవసరం.

"చిన్న ట్రాక్టర్లు"

రామిని దున్నడం దగ్గరనుంచి పంటను ఇంటికి చేర్చేదాకా వరకు పురాతన పద్ధతులను విడనాడ నంతవరకు, ఆధునిక పద్ధతులను చేపట్టనంతవరకు మన వ్యవసాయ రంగానికి మోక్షం లేదు. ప్రపంచంలో పుష్కలంగా, తక్కు జనానికి కావలసిన దానికంటె అధికంగా పండిస్తున్న ప్రతిదేశం ఆధునిక పద్ధతులద్వారా అభివృద్ధిని సాధించిందే.

ఆధునిక పద్ధతులను మన దేశంలో ప్రవేశపెట్టడానికి వున్న ఒక చిక్కు అని హెచ్చు వ్యయంతో కూడినది కావడం. ఈ చిక్కును అధిగమించడంలో రైతులకు ప్రభుత్వాలే తోడ్పడవలసివుంది. చౌకలో ఎరువులనుంచి, వ్యవసాయ పరికరాల వరకు సమస్తాన్ని సమకూర్చవలసివుంది.

ఉదాహరణకు, ట్రాక్టర్లనే తీసుకుంటే, అవి పెద్ద కమతాలవుగాని లాభసాటి కావని తటస్థయంతో కూడినవి. చిన్న కమతాలే అధిక సంఖ్యగా వున్న మన దేశానికి వీటికి ప్రత్యామ్నాయంగా "చిన్న ట్రాక్టర్లను" సేకరించుకోవాలి.

అటువంటి "చిన్న ట్రాక్టర్లను" హైదరాబాదులోని ఆల్విన్స్ కంపెనీ ఒక జాపనీస్ సంస్థ సహకారంతో ఉత్పత్తి చేయబడుతున్నదనే వార్త రైతులకు సంతోష కారణం కాగలదు. వీటిని "పవర్ టిల్లర్లు" అంటున్నారు. ట్రాక్టర్ల వలెనే ఇవికూడా సమర్థవంతమైనవట. వల్లపు భూములకు, మెట్ట భూములకు కూడా ఇవి పనికివస్తాయి. కొనుగోలు, నిర్వహణకూడా చౌకలో తేలిపోతాయి. వాటిని ఉపయోగించడానికి కూడా పెద్ద నైపుణ్యం అవసరంలేదు. దృఢంగా వుంటాయి. ఇన్ని ప్రయోజనాలున్న ఈ పవర్ టిల్లర్లు మన దేశంలో విరివిగా ఉత్పత్తి అయి, రైతులకు సులభంగా అందుబాటులోకి వచ్చినప్పుడు మన వ్యవసాయం తప్పక అభివృద్ధి చెందుతుంది.

నన్నటి రైతులు సయితం కొనుగోలు చేయడానికి వీలుగా ఈ "చిన్న ట్రాక్టర్లను" వాయిదాల పద్ధతిపై అందజేయడానికి ఏర్పాటు జరిగితే మరింతగా సంతోషించవచ్చు.

మన రాజకీయ పరిస్థితి: కామరాజ్, లోహియాల భిన్నాభిప్రాయాలు

ఈ దాని ప్రారంభంలో మొదటి పరిహేళనలు ఎంత ముఖ్యమైనవో పరిణామం తరువాత అంత ముఖ్యమైనది. శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి మృతికల్ల ఏర్పడిన శూన్యత పూరించబడలేదు. పార్టీ నాయకత్వం వహించి ఎన్నికలలో మన తరువాత ఏమిటి? అన్న ప్రశ్నలతో అధికారపక్షం కొత్త సంవత్సరంలో ప్రవేశిస్తున్నది.

కిందటివారం ఢిల్లీ ప్రెస్ క్లబ్‌లో కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్, అపార్టీ వివిధ వైపరీత్యాలు రామ మనోహర్ లోహియాలు చేసిన ప్రకటనలు మన రాజకీయ పరిస్థితిపై పరస్పర విరుద్ధమైన చిత్రణలు చేస్తున్నాయి. కేరళకోసమో అన్ని రాష్ట్రాలకోసమో, కేంద్రంకోసం కాంగ్రెస్ అధికారం వదులుకోవలసిరాదు అని కామరాజ్ చెప్పారు. హిందీ మాటలే రాష్ట్రాలలో తప్ప కాంగ్రెసుపార్టీ విగిరిన రాష్ట్రాలలో ఓటు పొందు దని లోహియా అన్నారు.

అయితే, కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ అధికార పక్షంలో ఏర్పడిన చీలికలు దేశంలో ప్రజాస్వామ్య ప్రియులకు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇందిరా గాంధీలో తనకు విభేదాలు లేవని కామరాజ్ అన్నప్పటికీ, ఇందిరా గాంధీ, సిండికేట్ వర్గాలకు మధ్య వైరుధ్యం లేదు. తన ఉన్నతపదవికి అవకాశమైన బాధ తక్కు శ్రీమతి ఇందిరా గాంధీ తగిలి ఉండేదని సిండికేట్ వర్గాలు భావిస్తూవున్నారు. అటువంటి ప్రజాభిప్రాయం వున్నదని, పరిణామాలు తీసుకువలసి, విధి నిర్వహణలో దీక్షదక్షతలతోనే వారు అంగీకరిస్తారో, ప్రధాని పదవికి అటువంటి ప్రత్యామ్నాయమైన అభ్యర్థి వారి దృష్టిలో సిద్ధంగా లేరు. అయితే ఈ సమస్య ఎప్పుడైనా తలెత్తడానికి వీలుగా వుండాలని వారి వుద్దేశ్యం.

ఇటీవల రోజులలో జరిగిన కొన్ని సంఘటనల వల్ల ప్రజలలో కాంగ్రెసుపట్ల భ్రమనం పెరగలేదు. కాంగ్రెసు వచ్చి మీనన్ రాజీనామా వార్తను మాస్కో రేడియో ప్రకటిస్తూ అంతకు పటహేమనమిషాల రోజు అంచింది. అలాగే కిరిలోవ్ జపాన్‌పై పాకిస్తాన్ రేడియో వ్యాఖ్యానిస్తూ కాంగ్రెసు పెత్తనానికి వ్యతిరేకంగా అటూ అభివర్ణించింది.

లోహియా జోస్యం

డాక్టర్ లోహియా ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల తర్వాత మరి పెక్కుమంది కాంగ్రెసువాదులు పార్టీనుంచి బహిష్కరించబడగలరని జోస్యం చెప్పారు.

ఇది ఇలా వుండగా, దేశంలో పరిస్థితి సంగతి రాదని, కాంగ్రెసుకు మరొక అవకాశమివ్వాలని చేతులో బాలాంధి కనిపిస్తున్నారు.

కాంగ్రెసు అధ్యక్షులు పక్క ప్రజల నమ్మకాన్ని పోయారని, అ అధువల్ల ఎన్నికలు జరిగితే, కాంగ్రెసుకు వారు వ్యతిరేకులవుతారని లోహియా అభిప్రాయపడ్డారు. కాంగ్రెసు కేంద్రంలో తిరిగి అధికారం లోకి వస్తే, అది పోరాటాల ద్వారా తిరిగి తెచ్చుకోగలదని ఆయన అంటున్నారు. వివిధ రంగాలలో వ్యయం చేయడం ద్వారాను, రక్షణాది ప్రభుత్వోద్యోగులను తుడిచిపెట్టడం ద్వారాను మాత్రమే కాంగ్రెసు తిరిగి అధికారంలోకి రాగలదు. అంతకంటే దాన్ని పోరాటాల ద్వారా తొలగించడం సాధ్యమని ఆయన నమ్ముతున్నారు.

ముఖ్యమైన ప్రాజెక్టులను, పారిశ్రమలను నాన్-హిందీ ప్రాంతాలలోనే నెలకొల్పాలని లోహియా వారసులు పెట్టినందువల్ల ఈ సారి నాన్-హిందీ ప్రధాని అభ్యర్థిని హిందీ ప్రాంతాలవారు కోడతారని కూడా లోహియా అన్నారు. యు. పి., బీహార్, రాజస్థాన్ మొదలైన హిందీ ప్రాంతాలలో మొదటి పరిణామం ఎంత ముఖ్యమైనదో పరిణామం తరువాత అంత ముఖ్యమైనది. శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి మృతికల్ల ఏర్పడిన శూన్యత పూరించబడలేదు. పార్టీ నాయకత్వం వహించి ఎన్నికలలో మన తరువాత ఏమిటి? అన్న ప్రశ్నలతో అధికారపక్షం కొత్త సంవత్సరంలో ప్రవేశిస్తున్నది.

కిందటివారం ఢిల్లీ ప్రెస్ క్లబ్‌లో కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్, అపార్టీ వివిధ వైపరీత్యాలు రామ మనోహర్ లోహియాలు చేసిన ప్రకటనలు మన రాజకీయ పరిస్థితిపై పరస్పర విరుద్ధమైన చిత్రణలు చేస్తున్నాయి. కేరళకోసమో అన్ని రాష్ట్రాలకోసమో, కేంద్రంకోసం కాంగ్రెస్ అధికారం వదులుకోవలసిరాదు అని కామరాజ్ చెప్పారు. హిందీ మాటలే రాష్ట్రాలలో తప్ప కాంగ్రెసుపార్టీ విగిరిన రాష్ట్రాలలో ఓటు పొందదని లోహియా అన్నారు.

అయితే, కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ అధికార పక్షంలో ఏర్పడిన చీలికలు దేశంలో ప్రజాస్వామ్య ప్రియులకు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇందిరా గాంధీలో తనకు విభేదాలు లేవని కామరాజ్ అన్నప్పటికీ, ఇందిరా గాంధీ, సిండికేట్ వర్గాలకు మధ్య వైరుధ్యం లేదు. తన ఉన్నతపదవికి అవకాశమైన బాధ తక్కు శ్రీమతి ఇందిరా గాంధీ తగిలి ఉండేదని సిండికేట్ వర్గాలు భావిస్తూవున్నారు. అటువంటి ప్రజాభిప్రాయం వున్నదని, పరిణామాలు తీసుకువలసి, విధి నిర్వహణలో దీక్షదక్షతలతోనే వారు అంగీకరిస్తారో, ప్రధాని పదవికి అటువంటి ప్రత్యామ్నాయమైన అభ్యర్థి వారి దృష్టిలో సిద్ధంగా లేరు. అయితే ఈ సమస్య ఎప్పుడైనా తలెత్తడానికి వీలుగా వుండాలని వారి వుద్దేశ్యం.

ఇటీవల రోజులలో జరిగిన కొన్ని సంఘటనల వల్ల ప్రజలలో కాంగ్రెసుపట్ల భ్రమనం పెరగలేదు. కాంగ్రెసు వచ్చి మీనన్ రాజీనామా వార్తను మాస్కో రేడియో ప్రకటిస్తూ అంతకు పటహేమనమిషాల రోజు అంచింది. అలాగే కిరిలోవ్ జపాన్‌పై పాకిస్తాన్ రేడియో వ్యాఖ్యానిస్తూ కాంగ్రెసు పెత్తనానికి వ్యతిరేకంగా అటూ అభివర్ణించింది.

లోహియా జోస్యం

డాక్టర్ లోహియా ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల తర్వాత మరి పెక్కుమంది కాంగ్రెసువాదులు పార్టీనుంచి బహిష్కరించబడగలరని జోస్యం చెప్పారు.

ఇది ఇలా వుండగా, దేశంలో పరిస్థితి సంగతి రాదని, కాంగ్రెసుకు మరొక అవకాశమివ్వాలని చేతులో బాలాంధి కనిపిస్తున్నారు.

కాంగ్రెసు అధ్యక్షులు పక్క ప్రజల నమ్మకాన్ని పోయారని, అ అధువల్ల ఎన్నికలు జరిగితే, కాంగ్రెసుకు వారు వ్యతిరేకులవుతారని లోహియా అభిప్రాయపడ్డారు. కాంగ్రెసు కేంద్రంలో తిరిగి అధికారంల

శ్రీ హరేకృష్ణ మెహతాబ్

జనకాంగ్రెస్ తరపున ఒరిస్సా శాసనసభకు పోటీ

కటక్, డిసెంబరు 27— ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ జనకాంగ్రెసు అభ్యర్థిగా కటక్ నియోజకవర్గంనుంచి శాసనసభకు పోటీ చేస్తారు. ఆయన ఒరిస్సా విద్యామంత్రి శ్రీ సత్యప్రియ మహంతితో పోటీ చేయనున్నారని తెలుస్తోంది. ఆయన ఒరిస్సా జనకాంగ్రెసు విస్తృత విడుదల చేసిన పాలసీ ప్రకారం తెలుస్తున్నది.

ఈ జాబితాలో రాష్ట్రశాసనసభకు పోటీ చేసే 30 మంది అభ్యర్థుల పేర్లు వున్నాయి. రాష్ట్రంలోని 143 శాసనసభ నియోజకవర్గాలలో 60 మంది 55 నియోజకవర్గాలనుండి తమ పార్టీ పోటీ చేస్తుందని ఒరిస్సా జనకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మిత్ర మోహన్ ప్రధాన్ విస్తృత పత్రికాప్రకటనతో అన్నారు. ఇతర అభ్యర్థుల జాబితా కొన్ని రోజులతో దర్శనం ఇచ్చిన తరువాత ప్రకటించబడుతుందని ఆయన పేర్కొన్నారు.

ప్రతిపక్షమధ్య ఎన్నికల ఒప్పందం కుదిరినట్లయితే జనకాంగ్రెసు అభ్యర్థుల సంఖ్య 40 నుంచి 45 వరకు మాత్రమే వుండగలదని శ్రీ ప్రధాన్ వివరించారు. జనకాంగ్రెసు తెలుపు పార్టీపై ఒకే నియోజకవర్గానికి అభ్యర్థులను నిలబెట్టవచ్చునని అయితే ఈ విషయంలో పార్టీ తుదిరూపును చేయలేదని ఆయన అన్నారు.

రాష్ట్ర శాసనసభలో ప్రస్తుతంవున్న 12 మంది సభ్యులలో నలుగురు మంది పేర్లు ఈ జాబితా వున్నాయి. వారిలో స్వతంత్ర మంత్రి శ్రీ విశ్వనాథం మహంతి శ్రీ ప్రధాన్ పేర్కొన్నారు.

స్వతంత్రపార్టీ అభ్యర్థులు

ఒరిస్సా శాసనసభ ప్రతిపక్ష నాయకుడు స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ ఆదివారం జిల్లాలలో శాసన సభ్యులుగా పోటీ చేస్తారని పార్టీ ఆఫీసు విడుదల చేసిన పార్టీ అభ్యర్థుల జాబితా ప్రకారం తెలుస్తున్నది.

ఆ జాబితాలో ఏడుగురు అభ్యర్థుల పేర్లు వున్నాయి. వారిలో ప్రస్తుతం శాసన సభ్యులుగా వున్న నల్గురు పేర్లు వున్నాయి.

బీహార్ నియోజక వర్గంనుంచి ఒరిస్సా ముఖ్యమంత్రి డాక్టర్ రాంచంద్ర మిశ్రాతో పోటీగా ప్రస్తుత స్వతంత్ర పార్టీ శాసన సభ్యుడు శ్రీ నందకిషోర్ మిశ్రాను పార్టీ నిర్ణయించింది.

డాక్టర్ రాంచంద్రప్రసాద్ మిశ్రా గణతంత్ర పరిషత్ అభ్యర్థిగా ఎన్నికయ్యారు. తరువాత ఆ పార్టీ స్వతంత్ర పార్టీలో కలిసిపోయింది. తరువాత ఆయన కాంగ్రెసులో చేరి మంత్రి అయ్యారు.

కాంగ్రెసు నుంచి ఇద్దరు మాజీ ఎం. పి. ల రాజీనామా

ఇండోర్, డిసెంబర్ 27 — మాజీ పార్లమెంటు సభ్యులు. 1939 నుంచి 8వ పంచవర్షం వరకు అఖిల భారత కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులు మాజీ రక్షణ మంత్రి శ్రీ బ్రిజ్‌లాల్ బియాని, పార్లమెంటు మాజీ సభ్యులు శ్రీ కె.ఎల్. భాటియాలు ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వానికు రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

వచ్చే జనరల్ ఎన్నికలలో శ్రీ బియాని పోటీ చేయబోవడం లేదని ప్రకటించగా, శ్రీ భాటియా కాపు వరకు గాని, లేదా పార్లమెంటు సభ్యుడుగా గాని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారు. శ్రీ భాటియా "శ్రేష్ఠత మధ్యతరగతి రాష్ట్రీయ నిర్మాణం" అనువాదంపై స్వతంత్ర అభ్యర్థిగా ఇండోర్ జిల్లా నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు. కొత్తగా ఏర్పడిన జనకాంగ్రెసులో చేరకుండా వుండాలని కోరుకుంటున్నట్లుగా అయన పేర్కొన్నారు.

శ్రీ బియాని తన జాబితా లేఖను కాంగ్రెసు కమిటీకి పంపకపోవడం పేర్కొన్నారు. ఇదేగాక తన జాబితాను పత్రికలతో కాంగ్రెసు అధ్యక్షుడు రీతిలో విడుదల చేసినట్లు వివరించారు.

1935 నుంచి 48 వరకు శ్రీ బియాని విదర్భ కాంగ్రెసు ప్రెసిడెంటుగాను, బొంబాయి అసెంబ్లీ సభ్యులుగాను పని చేశారు.

తాను ప్రస్తుతం ఏ రాజకీయ పక్షంలో చేరడంలేదు శ్రీ బియాని ప్రకటించారు.

గుంటూరు, డిసెంబరు 27 — పార్లమెంటు 11వ శేషంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జీలు ఇద్దరిని నియమించారు. ఇక్కడ చుట్టుగా నియామకాలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా శ్రీ జి. వి. పుట్టస్వామి అయ్యంగార్, శ్రీ కె. వెంకటేశ్వరరావు గారిని, శ్రీ సూర్యదేవర జనార్దన్ గారిని కార్యదర్శిగా అధ్యక్షవర్గం నియమించింది. వారిని నియమిస్తున్నది.

ఏకరాజ ప్రధాన కార్యదర్శి పేర అంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జీలు కాంగ్రెసు కమిటీ, గుంటూరు జిల్లా నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. వారిని నియమించడం ద్వారా కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి న్యాయమూర్తులు లభించినట్లు అయింది.

భారత యూనియన్‌లో జమ్మూ, కాశ్మీర్ విలీనం

అక్కడి ప్రజాస్వామిక శక్తుల అభిమతానికి అనుగుణమేనని గజేంద్రగడ్కర్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 27— కాశ్మీర్ ఇండియాలో విలీనం కావడానికి ఆ రాష్ట్రంలోని ప్రజాస్వామిక శక్తులు సముఖంగా వున్నవన్న విషయంలో సంతృప్తి చెందిన తర్వాతనే దానిని విలీనానికి భారత ప్రభుత్వం అంగీకరించినదని బొంబాయి విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ శ్రీ వి. గజేంద్రగడ్కర్ వివరించారు.

కాశ్మీరు గురించి కర్దార్ పటేల్ స్మారక విద్యాంగం ఏర్పాటు చేసిన ఉపన్యాసంలో నే డాయన కొలి ఉపన్యాసమిస్తూ 1947 అక్టోబరు 15 వ తేదీకి కాశ్మీర్ పూర్తిగా మహారాజా హరిసింగ్ ఆధీనంలో వున్నదని ఇండియాతో నోపాకిస్తాన్‌తో చేరడానికిగాని లేదా తన స్వాతంత్ర్యాన్ని వ్యక్తం కూడా వుంచుకోవడానికిగాని ఆయనకు స్వేచ్ఛవున్నదని అన్నారు.

కాశ్మీర్ భవితవ్యంపై ఏ నిర్ణయానికి రావడానికైనా మహారాజుగారు అధికారాన్ని మన్లీ లీగ్ నాయకుడు షేక్ అబ్దుల్లా గారికి అప్పగించారని, రాజ్యాంగ సభ్యులు కాంగ్రెసు కూడా అమోదించినదని ఆయన చెప్పారు.

షేక్ అబ్దుల్లా అప్పటికే కాశ్మీరులో వివాదాలకు అతీతమైన వ్యక్తి అని, కాశ్మీర్ ప్రజల ప్రజాస్వామ్య విధానానికే ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వసించారని గజేంద్ర గడ్కర్ తెలిపారు.

కాశ్మీర్ ఇండియాలో చేరినప్పుడు మహారాజా ప్రతిపాదనను షేక్ అబ్దుల్లా బలపరచినప్పుడే కాశ్మీరు కోర్కెకు కేంద్ర ప్రభుత్వం మైత్రి హస్తాలు నెహ్రూ కర్ణ కాలేదని ఆయన వివరించారు.

అయితే ఇండియాలో కాశ్మీర్ విలీనం కావాలన్న కాశ్మీర్ మహారాజా ప్రతిపాదనను ఆ రాష్ట్రంలోని ప్రజాస్వామిక శక్తులు సముఖంగా వున్నట్లు కాంగ్రెస్ విశ్వసించిన తర్వాతనే నెహ్రూ ఇందుకు అంగీకరించారన్నారు.

ఇండియాలో కాశ్మీర్ విలీన చరిత్రను గురించి పరిశీలించేటప్పుడు ఈ విషయాన్ని విస్మరించరాదని గజేంద్రగడ్కర్ చెప్పారు.

కాశ్మీర్ ఇండియాలో విలీనమైన తర్వాత రాష్ట్ర రాజ్యాంగ పరిషత్తు రాజ్యాంగాన్ని ఆమోదించడం, రెండుసార్లు జనరల్ ఎన్నికలు జరగడం వంటివి అయన వివరించారు.

ఎన్నికల కన్నుకు భారత ప్రభుత్వానికి, కాశ్మీర్ ప్రభుత్వానికి మధ్య జరిగిన ఒప్పందాలు పరిశీలించగా, రెండోట్లు చక్కటి సమన్వయం పరిపాలనా విధానం అభివృద్ధి చెందుతూ కలిగిన దృష్టాంతం, నేడు జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రం ఇండియన్ యూనియన్‌లో అంతర్భాగమయినదని అయన వివరించారు.

భారత రాజ్యాంగాన్ని జమ్మూ-కాశ్మీర్ రాజ్యాంగాన్ని సవరించినదే ఇక కాశ్మీరు ఇండియానుంచి విడిపోయడానికి అవకాశం లేదని అయన చెప్పారు.

పాకిస్తాన్ మొదట జరిపిన దురాక్రమణను గురించి, ఆ తరువాత ప్రవర్తనను గురించి గజేంద్రగడ్కర్ వివరిస్తూ మనకి తీర్మానాలను ఇండియా పాటించడం లేదని విడిచేసే అస్సారం లేన్నాడు.

ముందుగా పాకిస్తాన్ తన విధులను నిర్వర్తిస్తేనే ఇండియా తన విధులను నిర్వర్తించే ప్రశ్న ఉదయించగలదన్నారు.

పాకిస్తాన్ తన కర్తవ్యం నెరవేర్చ నందువలనే కాశ్మీర్ సమస్య ఏర్పడినదని గజేంద్రగడ్కర్ వివరించారు.

"నా రాజీనామా టిక్కెట్టు నిరాకరణ కారణంకాదు"

శ్రీ కృష్ణమీనన్ వివరణ

లక్నో, డిసెంబరు 27— కాంగ్రెసుచే మీకు టికెట్టు నిరాకరించడం వల్లనే మీరు రాజీనామా చేసినట్లు దృష్ట్యా ఇంకా ఆ పార్టీలో అత్యధిక కాలం కొనసాగుతూ కూడా ఇతరులు రావలసినదిగా మీరు సూచిస్తారా? అనే ప్రశ్నకు కాదు మాజీ రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ సమాధానమిస్తూ,

నాకు తమకు తోచిన ప్రకారం వ్యవహరించాలని, తాను యిచ్చే సలహా ఏదీ లేదు వక్రికలవారితో మీనన్ అన్నారు.

కాంగ్రెసు నుంచి మీరు రాజీనామాచేసి నందున ఎట్టి పరిణామాలు ఏర్పడగలవన్న ప్రశ్నకు అయన సమాధానమిస్తూ తన రాజీనామాలో విచ్ఛిన్నమేమీ లేదన్నారు.

కేవలం తమకు టిక్కెట్టు నిరాకరించబడినందువలనే తాను కాంగ్రెసు నుంచి వైదొలగుట జరిగినదని అయన వివరించారు.

క్రిస్మస్ సందర్భంలో అమెరికాలో మృతుల సంఖ్య

500 లకు పైగా వుండవచ్చునట

న్యూయార్క్, డిసెంబరు 27— అమెరికాలో క్రిస్మస్‌రోజున రోడ్డు ప్రమాదాలలో మరణించినవారి సంఖ్య 500 కు పైగా వుండవచ్చునని అనుకొంటున్నారు.

గత సంవత్సరం క్రిస్మస్‌కు రోడ్డు ప్రమాదాలలో 720 మంది మరణించారు.

ఫ్రాన్స్‌లో 73 మంది మృతి

పారిస్, డిసెంబర్ 27— వాతావరణం వడగడ్డ లో హెచ్చు భాగాలలో తీవ్రమవ్వడం వల్ల ఫ్రాన్స్‌లో క్రిస్మస్ సంవత్సరాంతపు రోడ్డు ప్రమాదాలలో మృతులవగలని వుండవచ్చునని భావిస్తున్నారు. క్రిస్మస్‌నాడు రోడ్డు ప్రమాదాలలో 73 మంది మరణించారు. గత సంవత్సరం మృతులసంఖ్య 85

బిజినెస్‌లో 117 మంది మరణం

లండన్, డిసెంబరు 27 — క్రిస్మస్ సంవత్సరం బ్రిటన్‌లో రోడ్డుప్రమాదాలలో మృతులసంఖ్య 72 గంటలలో 117 వరకు చేరవచ్చునని. ఇదివరకు కంటే ఇంకా ఎక్కువ చేరవచ్చునని భావిస్తున్నారు.

గత సంవత్సరం అయిదు రోజులతో 78 మంది మరణించగా, 1963 లో క్రిస్మస్ రోజు అన్నింటిలో కలిపి మొత్తం 120 మంది మృతిచెందారు.

గతవారంలో శుక్ర, శనివారాలలోనే 99 మంది మరణించారు.

మద్రాసు మాజీ మంత్రి శ్రీ కె. ఆర్. కరుణ్ డిసెంబర్ 26 వ తేదీన విలేకరులతో మాట్లాడుతూ, తాను మొగలూరు లోకసభ సీటుకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తెలియజేశారు.



విజయవాడలో ఆంధ్ర ఫిలిం వాణిజ్య మండలి సమావేశంలో ప్రసంగిస్తున్న సమాచార మంత్రి శ్రీ గురుమూర్తిని, మండలి అధ్యక్షులు శ్రీ బెనర్జీని చిత్రంలో చూడవచ్చు

వివిధ రంగాలలో స్వయంపోషకత్వం

మన ప్రణాళికల లక్ష్యమిదేనని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చౌధురి వివరణ

కటక్, డిసెంబర్ 27— వివిధ రంగాలలో స్వయంపోషకత్వాన్ని సాధించడమే మన ప్రణాళికల లక్ష్యమని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ కనీరామ్ చౌధురి పేర్కొంటూ ఈ లక్ష్య సాధనకు ప్రజలు కష్టించి పని చేయడం, త్యాగాలకు సిద్ధపడడం అవసరమన్నారు.

కార్మికుల ఆర్థిక వివరాలకు సంబంధించిన జాతీయ సదస్సు పదవ మహాసభలు, 19వ భారతీయ ఆర్థిక వివరాల మహాసభకు విన్న అయన ప్రారంభోపన్యాసం చేస్తూ నేడు సమాజంలోని వివిధ దేశాల మధ్య సంబంధాలు ఒక దేశంలోని వివిధ వర్గాలమధ్య సంబంధాలవలెనే వున్నవని, అందువల్ల ఎవరికి ఏమాయాన్ని గురించి నేడు కాదనవస్తున్నతగా వివాదం అవసరం లేదని అన్నారు.

అంతే మంచికో చెడ్డకో విదేశీ పరిస్థితి వీలైనంత తొందరలో విడిపోవాలన్న అభిప్రాయం నేడు పేదదేశాలలో దృఢత దేశాలలోను కూడా పెరుగుతుందిలో కాదనవస్తున్నదన్నారు.

అంటే అభివృద్ధి కృషి సాగిస్తున్న ఏ దేశమయినా త్వరితంగా పురోగతి సాధించడానికై విదేశీ సహాయం ఉద్దేశించబడినదని ఇస్తుంది అంతా గుర్తించారని అయన చెప్పారు.

విదేశీ సహాయంలోని ఒప్పందాలను గురించి, స్వయం పోషకత్వాన్ని సాధించవలసిన అవసరతను గురించి అర్థిక వివరణలు ప్రజలకు వివరించాలని కనీరామ్ చౌధురి కోరారు.

కోయంబత్తూరుకు 60 మైళ్ళ దూరాన వున్న వీలగిరి కొండపై కొత్తగా ఏర్పడిన రేయాన్ ఫ్యాక్టరీని మద్రాసు పరిశ్రమల మంత్రి శ్రీ వెంకట్రామన్ ఈ నెల 28 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

వాడంలో మరొక రోజు శలవు

జాతీయుల్లు కుప్రభుత్వం ఆదేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 27 — దేశంలోని జాతీయుల్లు అన్నిచోట్ల గత వారంలో మరొక రోజు శలవు పాటించాలని కేంద్రప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది.

అంతర్జాతీయంగా వున్న పరిస్థితి దృష్ట్యా ఈ నెల 23 వ తేదీన జారీఅయిన ఉత్తర్వు పునరుద్ఘాటించుచుని ఈ ఉత్తర్వు జారీచేశారు.

ఈ ఉత్తర్వులు ప్రకారం ఏ జిల్లాను మూసివేయబడ్డట్టు ప్రకటించడంగాని, మూసివేయడంగాని జరగదు. ఇలాంటి పరిస్థితి ఏర్పడితే ముందుగా చెక్‌పోస్టులు కమిషనర్ నుంచి లిఖితపూర్వకమైన అనుమతి పొందాలి.

మరి ప్రత్యేకగాని లేదా పబ్లిక్ సెలవుగాని. రెండింటి మిళితమైనగాని ఎలిమెంటరీ స్కూళ్ళకు ఈ ఉత్తర్వు వర్తిస్తుంది.

ఉత్తర్వులను ఉల్లంఘించేవారికి పై అధికారులు శిక్షిస్తారు.

హనోయ్ సమీపంలో తిరిగి అమెరికా దాడులు

నగరానికి 12 మైళ్లలోని స్థావరాలపై బాంబులు

సైగాన్, డిసెంబర్ 27—

రెండురోజుల క్రిస్మస్ యుద్ధ విరమణ గడువు పూర్తికాగానే అమెరికా విమానాలు హనోయ్‌కి 12 మైళ్ళ దూరంలోగల స్థావరాలపై బాంబులవర్షం కురిపించాయి.

హనోయ్ ప్రాంతంలో యుద్ధసామగ్రి నిల్వలపైన, యుద్ధ కేంద్రాల స్థావరాలపైన అనేక విమానాలు దాడిచేసినట్లు అమెరికా సైనిక ప్రతినిధి తెలియజేశారు.

ఉత్తర వియత్నాం కాలమానం ప్రకారం 12 మైళ్ళ పరిధిలో దాడులు జరుగుతున్నవి అని ప్రతినిధి తెలియజేశారు.

అయితే ఆ స్థావరం వివరాలను వెల్లడించలేదు.

ఈ కారణం ప్రధానంగా వుండడం వల్ల దాడులు పరిమితంగా జరిగాయని అయన తెలియజేశారు. అయితే విమాన దాడులకి ఎంత నష్టం జరిగిందో తెలియజేయలేదు.

యుద్ధ విరమణ గడువు ముగిసిన ఒక గంటలోనే ఈ దాడులు ప్రారంభమైనవి.

అమెరికన్ బాంబర్లదళం మరొకటి కనీసం 24 మైళ్ళకు వియట్నాంగ్ దళాల స్థావరం కలదని ఊహించి దాడిచేసాయి. సైగాన్ నగర మధ్యలోగల భవనాలకూడా కదిలినట్టాయి.

వియట్‌కాంగ్ దళాలు క్రిస్మస్ యుద్ధ విరమణ ఒడంబడికను 120 సార్లు ఉల్లంఘించినట్లు అమెరికా, దక్షిణవియత్నాం అధికారులు విన్న తెలియజేశారు.

రెండువారాలక్రితం హనోయ్‌కి అయిదు మైళ్ళ దూరంలో జరిగిన దాడులలో పౌర నివాస ప్రాంతాలపై బాంబుల వర్షం కురిసిన విషయమై సమాధానం చేయలేదని ఆ ప్రతినిధి పునరుద్ఘాటించారు.

గెరిల్లా దళాలతో జరిగిన 41 సంఘటనలలో దక్షిణవియత్నాం సైనికులు, పౌరులు 12 మంది మరణించారని, 25 మంది గాయపడ్డారని దక్షిణవియత్నాం ప్రభుత్వం ప్రతినిధి తెలియజేశారు.

ఉత్తరవియత్నాం ఆరోపణ

హాంగ్‌కాంగ్, డిసెంబరు 27— అమెరికా దళాలు క్రిస్మస్ యుద్ధవిరమణను ఉల్లంఘించినట్లు ఉత్తరవియత్నాం అధికారవర్గం హనోయ్‌లో ఆరోపించింది.

అమెరికా బాంబుల దాడులు హనోయ్ రాష్ట్రంలో అర్ధరాత్రి మరుసటిరోజు, ఉత్తర వియత్నాంలో తుందలకొద్ది రోజులు కాగా కొన్ని మరణించినట్లు కూడా ఆ వార్తా సంస్థ వివరించింది.

అమెరికా విమానాలు హనోయ్‌కి 12 మైళ్ళ దూరంలోగల స్థావరాలపై బాంబులు వర్షం కురిపించాయి.

హనోయ్ ప్రాంతంలో యుద్ధసామగ్రి నిల్వలపైన, యుద్ధ కేంద్రాల స్థావరాలపైన అనేక విమానాలు దాడిచేసినట్లు అమెరికా సైనిక ప్రతినిధి తెలియజేశారు.

ఉత్తర వియత్నాం కాలమానం ప్రకారం 12 మైళ్ళ పరిధిలో దాడులు జరుగుతున్నవి అని ప్రతినిధి తెలియజేశారు.

అయితే ఆ స్థావరం వివరాలను వెల్లడించలేదు.

ఈ కారణం ప్రధానంగా వుండడం వల్ల దాడులు పరిమితంగా జరిగాయని అయన తెలియజేశారు. అయితే విమాన దాడులకి ఎంత నష్టం జరిగిందో తెలియజేయలేదు.

యుద్ధ విరమణ గడువు ముగిసిన ఒక గంటలోనే ఈ దాడులు ప్రారంభమైనవి.

అమెరికన్ బాంబర్లదళం మరొకటి కనీసం 24 మైళ్ళకు వియట్నాంగ్ దళాల స్థావరం కలదని ఊహించి దాడిచేసాయి. సైగాన్ నగర మధ్యలోగల భవనాలకూడా కదిలినట్టాయి.

వియట్‌కాంగ్ దళాలు క్రిస్మస్ యుద్ధ విరమణ ఒడంబడికను 120 సార్లు ఉల్లంఘించినట్లు అమెరికా, దక్షిణవియత్నాం అధికారులు విన్న తెలియజేశారు.

రెండువారాలక్రితం హనోయ్‌కి అయిదు మైళ్ళ దూరంలో జరిగిన దాడులలో పౌర నివాస ప్రాంతాలపై బాంబుల వర్షం కురిసిన విషయమై సమాధానం చేయలేదని ఆ ప్రతినిధి పునరుద్ఘాటించారు.

గెరిల్లా దళాలతో జరిగిన 41 సంఘటనలలో దక్షిణవియత్నాం సైనికులు, పౌరులు 12 మంది మరణించారని, 25 మంది గాయపడ్డారని దక్షిణవియత్నాం ప్రభుత్వం ప్రతినిధి తెలియజేశారు.

145 మంది గ్రామస్తుల మృతి

హనోయ్, (దక్షిణ వియత్నాం) డిసెంబరు 27— ఒక అమెరికా విమానం జరిపిన దాడి సందర్భంలో ఒక గ్రామానికి చెందిన 145 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు దక్షిణవియత్నాం అధికార ప్రతినిధి విన్న తెలియజేశారు.

మృతుల సంఖ్య 108 అని మొన్నటి తెలియజేయబడింది. అయితే మరణించిన 145 మంది జనాభా తనపరిగణలదని ఈ అధికారి తెలియజేశారు.

అమెరికా విమానం ఒకదాన్ని బౌద్ధ దేవాలయాన్నికూడా ధ్వంసం చేసింది.

దక్షిణవియత్నాం దళాలకు నష్ట

సైగాన్, డిసెంబర్ 27— డిసెంబరు 24 తో అంతమైన వారంలో దక్షిణవియత్నాం దళాలకు చెందిన 298 మంది మరణించారని, 37 మంది జాడ తెలియడంలేదని సైనికులు ప్రకటించింది.

వియట్‌కాంగ్ దళాలతో ఈ వారంలో 1638 మంది మరణించారని, 108 మైనికులు పట్టుబడ్డారని ఈ ప్రకటన వెల్లడించింది.

ఉత్తరవియత్నాంలో చర్చిల విధ్వంసం

టోక్యో, డిసెంబర్ 27— ఉత్తర వియత్నాంలో గత సంవత్సరం ఏప్రిలు నుంచి 200 కన్నా పైగా క్రైస్తవ మందిరాలను, దేవాలయాలను ఉత్తరవియత్నాం అమెరికా విమానాలు బాంబులు వేసి ధ్వంసం చేశాయని ఉత్తర వియత్నాం వార్తా సంస్థ విన్న వెల్లడించింది.

అమెరికా బాంబుల దాడులు హనోయ్ రాష్ట్రంలో అర్ధరాత్రి మరుసటిరోజు, ఉత్తర వియత్నాంలో తుందలకొద్ది రోజులు కాగా కొన్ని మరణించినట్లు కూడా ఆ వార్తా సంస్థ వివరించింది.

అమెరికా బాంబుల దాడుల్లో హనోయ్ రాష్ట్రంలో అర్ధరాత్రి మరుసటిరోజు, ఉత్తర వియత్నాంలో తుందలకొద్ది రోజులు కాగా కొన్ని మరణించినట్లు కూడా ఆ వార్తా సంస్థ వివరించింది.

అయితే ఉత్తర రాష్ట్రాల ప్రభుత్వాలు ఏ ఆధారాన్ని గురించి అయిన వర్ణనలు జరపవలసి ప్రభుత్వం సిద్ధంగా వున్నవని ఈ నెల ఎనిమిదవ తేదీన హోం మంత్రి జవహర్ రాజ్యసభలో ప్రకటించారు.

ఇప్పుడు కుదిరిన ఒప్పందం రాజ్యసభలో జవహర్ చేసిన ప్రకటనకు పూర్తిగా అనుగుణంగా వున్నదని ప్రభుత్వ ప్రతినిధి తెలిపాడు.

"కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలి"

అంతవరకు దీక్ష సాగించాలనే సూర్యదేవ్ వివరణ

కండీషర్, డిసెంబర్ 27—కండీషర్ తదితర పరిస్థితులవల్ల కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా ప్రకటించేంతవరకు తాను దీక్షకొనసాగిస్తానని ఆమరణ నిరాహారదీక్ష కొనసాగిస్తానని విశ్వవిద్యాలయ సమాజ్ అధ్యక్షుడు యోగిరాజ్ సూర్యదేవ్ సింగ్ ప్రకటించారు.

సర్దార్ సింగ్ దీక్షను వ్యతిరేకించి సూర్యదేవ్ 11 రోజులుగా చేస్తున్న దీక్ష కొనసాగిస్తున్నారు.

కండీషర్, జాతీయ ప్రాంతాలు గుర్తించి పరిష్కరించడానికి ఏర్పాటైన కమిషన్ మరియు పంజాబు ముఖ్యమంత్రి ప్రతాప్ సింగ్ కైరాన్ తీర్పుకు కట్టుబడి వుండాలని ప్రభుత్వం ఆదేశించినట్లు అమృతసర్‌నుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి.

కాని ఇవి అంగీకరించబడిన ప్రతిపాదనలో భాగం కాదని ఇక్కడ అధికారవర్గాలు వారన్నారు.

పంజాబ్ సింగ్ తన స్వకీయమైన అభిప్రాయాన్ని తమకు చెప్పి దీక్ష అయిపోవటానికి ప్రకటన కోరినట్లు అమెరికా విమాన్ ప్రకటించి ఒక రన్నారు.

ఆ లాంటి ఆయన ప్రకటనకు ప్రభుత్వం సిద్ధంగా వుంటే అప్పుడు ఇందిరా గాంధి మధ్యవర్తిత్వం బాటకమే నన్నాడు.

కండీషర్ విషయంలో ప్రధాని ఏ నిర్ణయాన్ని తీసుకున్నా అది ఇక్కడ రివెంజ్ ఆధారంగా జరగరాదని అ ప్రతినిధి చెప్పారు.

ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయకపోవడం గురించి తమ యిచ్చిన తీర్పు అమ సూర్యదేవ్‌కు వివరించడం జరిగేవరకు అయన నిరాహార దీక్ష సాగించడం ఒకటే మార్గమని ఆ ప్రతినిధి చెప్పారు.

సూర్యదేవ్ నేటికి మొత్తం 21 పౌండ్ల బరువు కోల్పోయాడు.

పంజాబు-హరియానా సమస్యలు

"అన్నిపక్షాలు ప్రధాని తీర్పుకు కట్టుబడాలి"

(1 వ పేజీ తరువాయి)

అన్నదానికి లోబడిన చర్చలను గురించి రాకపోవడ నీటి హామీనిచ్చి మంత్రి పంజాబు ముఖ్యమంత్రి ముసాపిరిమంత్రి పూర్తి వివేచనకోసం ప్రభుత్వం కిరీటిస్తున్నది.

వివాదాస్పద మైన ప్రాంతాలను గురించి పరిశీలించడానికి ఏర్పాటైన కమిషన్ మరియు పంజాబు ప్రభుత్వం అంగీకరించినట్లు అమృతసర్‌నుంచి వచ్చిన వార్తా తెలుపుతున్నది.

కాని ఇవి అంగీకరించబడిన ప్రతిపాదనలో భాగం కాదని ఇక్కడ అధికారవర్గాలు వారన్నారు.

పంజాబ్ సింగ్ తన స్వకీయమైన అభిప్రాయాన్ని తమకు చెప్పి దీక్ష అయిపోవటానికి ప్రకటన కోరినట్లు అమెరికా విమాన్ ప్రకటించారు.

ఆ లాంటి ఆయన ప్రకటనకు ప్రభుత్వం సిద్ధంగా వుంటే అప్పుడు ఇందిరా గాంధి మధ్యవర్తిత్వం బాటకమే నన్నాడు.

కండీషర్ విషయంలో ప్రధాని ఏ నిర్ణయాన్ని తీసుకున్నా అది ఇక్కడ రివెంజ్ ఆధారంగా జరగరాదని అ ప్రతినిధి చెప్పారు.

ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయకపోవడం గురించి తమ యిచ్చిన తీర్పు అమ సూర్యదేవ్‌కు వివరించడం జరిగేవరకు అయన నిరాహార దీక్ష సాగించడం ఒకటే మార్గమని ఆ ప్రతినిధి చెప్పారు.

సూర్యదేవ్ నేటికి మొత్తం 21 పౌండ్ల బరువు కోల్పోయాడు.

ఖమ్మం జిల్లాలో కుటుంబనియంత్రణ

కరీంనగర్, డిసెంబర్ 27— ఖమ్మం జిల్లాలో 3140 వేల్డమీ అవసరేషన్ 3 61 లక్షలు 1968 ఏప్రిల్‌నుంచి మొదటి వరకు అమర్చడం జరిగినదని జిల్లా ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె. ఆంజనేయశర్మ పత్రికా విలేకరులమధ్య పేర్కొన్నారు. ఈ సంవత్సరం కుటుంబ నియంత్రణ కార్యక్రమాల నిమిత్తం ఖమ్మం జిల్లాకి అగ్రస్థాన మవుతుందని అయన వివరించారు.

కుటుంబ నియంత్రణ విధానాల సందర్భంగా నే 10 0 వేల్డమీ అవసరేషన్లు 280 లక్షలు అమర్చడం జరిగిందని శ్రీశర్మ పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణ ఉత్సవాలను విజయవంతం చేసి ఎంతమంది వైద్యులు నిర్వహించి, కమిటీ సిబ్బందికి అందరికీ అభినందనలు తెలిపారు.

గడియారం రు. 6/- లు మాత్రమే



మా హెచ్ఎంటి నిస్టమ్ స్కీమ్ క్రింద, 15 జ్యూవెల్స్, అయిదు సంవత్సరాల గ్యారంటీతో రిస్ట్ వాచ్‌ను మాత్రం రు. 6/- లతో పొందవచ్చు. పోస్టేజి రు. 1-25 పై. అదనం.

మా హనీమూన్ పెంటు ప్రచారానికి ఈ స్కీము ప్రారంభించబడినది. నష్టపోవడం సొమ్ము వాపసు చేయబడుతుంది.

London Trading Agency,
Watch Suppliers (A.P.V.)
P.B.No. 88 Jullundur City.

తరకటూరు గ్రామ పంచాయతీ టెండరు నోటీసు

కృష్ణాజిల్లా బందరు తాలూకా, తరకటూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఈ దిగువ పేర్కొనబడిన పనులు చేయుటకుగాను సీలువేసిన టెండర్లు తేది 4-1-69 వ తేదీ మధ్యాహ్నం 3 గం. లకు వరకు సర్పంచ్ గారిదగ్గిరి వారి అధ్యక్షతన పంచాయితీ కార్యాలయంలో స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3.30 గం. లకు టెండర్లు సమక్షమున తెరవబడును. పంచాయితీ రిజిస్టర్డు కంట్రాక్టర్లను తీసుకొని టెండర్లు తీసుకోవలసినది. సకాలములో వచ్చిన టెండర్లు మాత్రమే అంగీకరించబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళలలో కాలములో తెలుసుకొనవచ్చును.

1. 18 కిలోమీటర్ల రోడ్లు రిపేరు చేయుట ఎస్టిమేటు మొత్తం రు. 10,440 చెల్లించవలసిన డిపాజిట్టు రు. 523
2. చెర్వుగట్ల 2 చోట్ల రేవులు ఎస్టిమేటు మొత్తము రు. 4,200 చెల్లించవలసిన డిపాజిట్టు రు. 210

(సం) కాట్రగడ్డ వీరరాఘవయ్య,
సర్పంచ్.

పైసిడెంట్ నిక్సన్‌తో సైనికాధికారుల చర్చలు

ఉభయులమధ్య అవగాహన

వాషింగ్టన్, డిసెంబర్ 27— ప్రెసిడెంట్ నిక్సన్‌తో తాము ఒక ఒప్పందానికి వచ్చామా లేదా వియా మీటింగ్ అధికారులు సంతృప్తి వ్యక్తంచేశారు.

ప్రెసిడెంట్ నిక్సన్‌తో తమ సమావేశాలు ముగిసిన తర్వాత, సైనికాధికారులు ఒక

రాజస్థాన్‌లో మంత్రుల రాజీనామావల్ల ఏర్పడిన పరిస్థితి

—కేంద్రానికి నివేదన

న్యూఢిల్లీ, డిసెంబర్ 26—

రాజస్థాన్ మంత్రి వర్గం మంచి తిరగబడటం కర్గానికి చెందిన అయిదుగురు మంత్రులు రాజీనామా చేయడం వల్ల ఏర్పడిన పరిస్థితిని కేంద్ర నాయకులకు రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా వివరించారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రిద్వారా ఆక్కడి పరిస్థితిని గ్రహించిన ప్రధాని, ఇతర కేంద్ర నాయకులు తిరుగుబాటు వాదులతో గట్టిగానే వ్యవహరించాలని అభిప్రాయంతో ఏకీభవించారు. రాజీనామా సమర్పించిన మంత్రులు శ్రీకుంభారామ్ ఆర్యా, హరిశ్చంద్ర సింగ్, ముగ్గురు ఉపమంత్రులు జాతీయవాదులను గవర్నర్ అమోదానికి రేపు పంపుతామని శ్రీ సుఖాడియా తెలిపారు. పేరు శ్రీ సుఖాడియా కేంద్ర హోం మంత్రి శ్రీ బి. బి. నందన్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదిక్ అలీని, శ్రీ అజయ్ మోహన్‌ను కలసి సంప్రదించారు.

మంత్రివర్గ ప్రతిష్ఠంభనతో మాట్లాడుతూ పరిస్థితి ఉద్యమంవల్ల తమ మంత్రివర్గంపై విశ్వాసమున్నదీ లేదిది తేలదని, అసెంబ్లీ సమావేశంలో ఉన్నప్పుడు ఈ ఉద్యమం జరుగుతేదేలేదని శ్రీ సుఖాడియా అన్నారు. జనరల్ ఎన్నికలకు ముందు అసెంబ్లీని సమావేశపరుస్తారా? అని అడుగగా సమావేశాన్ని జరుపవలసినంత వరకు ప్రభుత్వం పడ్డదేదనగవర్నర్ ఈ అంశాన్ని నిర్ణయించాలని అయన సమాధానమిచ్చారు.

కొత్తమంత్రులను నియమించే విషయమై ఏమైనా ప్రతిపాదనలను దర్శించారా? అన్న ప్రశ్నకు అట్టి అవసరం కల్గితే చర్చిస్తామని అయన అన్నారు.

శ్రీ మేడూరు వాగేశ్వరరావు

రాష్ట్ర ఖాదీబోర్డు అధ్యక్షుడుగా నియామకం సంభవమా?

గుంటూరు, డిసెంబర్ 26 — గుంటూరు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మేడూరు వాగేశ్వరరావు రాష్ట్ర ఖాదీ బోర్డు అధ్యక్షుడుగా నియమితులు కావచ్చునని ఇక్కడ గట్టి వదంతులు వ్యాపించినవి.

రానున్న ఎన్నికలలో అసెంబ్లీ పోటీ చేసే విషయం ఖాదీ బోర్డు అధ్యక్ష పదవికి శ్రీ అప్పగాని భగవంతరావు రాజీనామా చేసిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ మేడూరు వాగేశ్వరరావు ఖాదీబోర్డు అధ్యక్షుడుగా నియమించబడిన పక్షంలో జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా కాంగ్రెస పక్షపు శ్రీ కాసు వెంగళరెడ్డి ఎన్నిక కాగలదనికూడా ఇక్కడ తెలుస్తున్నది.

శ్రీ వెంగళరెడ్డి శాస్త్రి మంత్రివర్గ అధ్యక్షులు.

డ్రైబ్యాటరీల ఉత్పత్తికి లైసెన్సు

నెలాఖరులో ఒక సంస్థచే ఉత్పత్తి ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 26 — డ్రైబ్యాటరీల తయారీకి లైసెన్సు పొందిన మూడు కంపెనీలలో ఒకటి నెలాఖరున ఉత్పత్తి ప్రారంభిస్తుంది.

ఈ విషయాన్ని ఎస్సెల్లా బ్యాటరీస్ కంపెనీ జనరల్ మేనేజర్ గత సాయంత్రం ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఎస్సెల్లా బ్యాటరీ విక్రయం మహాపట్టణంలో అయిన ఇక్కడకు వస్తారు ఈ మహోత్సవలో దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన 60 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు.

ఎస్సెల్లా జనరల్ మేనేజర్ శ్రీ జోషి పత్రికలవారితో మాట్లాడుతూ మన దేశంలో డ్రైబ్యాటరీల ఉత్పత్తి దారులు విదేశాలకోసం విదేశాలపై ఆధారపడవలసి వస్తున్నదని అన్నారు.

రూపాయి తగ్గింపు వలితంగా దేశంలో తయారౌతున్న డ్రైబ్యాటరీల ధర పదిశాతం పెరిగినదని అయన అన్నారు.

ఈ మహోత్సవ ప్రారంభ సమారోహం విశ్వ కర్మాతి జరిగింది.

ప్రముఖ స్థానిక వాణిజ్యవేత్త, ఎస్సెల్లా డైరెక్టర్స్ బోర్డు అధ్యక్షులు అయిన శ్రీ పన్నాలాల్ పిట్టి ఈ ఉత్సవానికి ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్రంలో రాగిపంట పాగుబడి

గత సంవత్సరం కంటె పెరిగినట్టు అంచనా

హైదరాబాద్, డిసెంబర్ 28— సెప్టెంబర్ అంతు వరకు రాష్ట్రంలో రాగి పంట 5,28,400 ఎకరాలలో సాగు అయినట్టు అంచనా వేశారు. గత సంవత్సరం అదే కాలంలో ఈ పంట 5,17,280 ఎకరాలలో సాగు చేశారు. ఇది గత ఏడాదికంటె రెండు శాతం ఎక్కువని అధికార వివేదిక తెలియచేస్తున్నది.

నల్గొండ, వరంగల్లు కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలలో ఈ పంట దాదాపు లేదనే చెప్పవచ్చు.

అనంతపురం పంటజిల్లాలలో ఈపంటను వానలక్రింద సాగుచేశారని. ఇతర జిల్లాలలో వరకాలంలో వర్షాలు పడడంవల్ల సాగు చేశారని ఆ వివేదిక తెలియజేస్తున్నది.

గుంటూరుజిల్లా సమాచార కేంద్రంలో శ్రీ శాస్త్రి చిత్రపటం

రాష్ట్రమంత్రి శ్రీ గురుమూర్తిచే ఆవిష్కరణ

గుంటూరు, డిసెంబరు 26— రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ బి. బి. గురుమూర్తి నేటి సాయంత్రం జిల్లా సమాచార కేంద్రంలో స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

ప్రధాని ఇందిరాగాంధి, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగార్ల చిత్రపటాలు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మేడూరు వాగేశ్వరరావు ఆవిష్కరించారు.

జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి శ్రీ ఎన్. గోపాలకృష్ణమూర్తి మంత్రికి స్వాగతం చెప్పారు.

అభివృద్ధి పథకాలను, చతుర్థ ప్రణాళిక లక్ష్యాలను వివరిస్తూ ప్రసంగించిన బోర్డుమాజీ మంత్రి శ్రద్ధతో పరిశీలించారు.

46 మంది మిజో దుండగుల లొంగుబాటు

షిల్లాంగ్, డిసెంబర్ 26— మిజో కొండలలోని మైదానాలకు ఆగ్నేయంగా 25 మైళ్ళ దూరంలో కాటి వాట్‌మన్ వద్ద గత శనివారం రాత్రి శ్రద్ధగా దళాలకు 46 మంది మిజో దుండగులు లొంగిపోయినట్టు నేడిక్కడ అధికారవర్గాలవారు వెల్లడించారు.

మార్గోవాలో 50 తులాల బంగారం స్వాధీనం

మార్గోవా, డిసెంబర్ 27— మొన్న ఇక్కడ మార్కెట్‌లో ఒకరి వద్ద కస్టమ్స్ ఉద్యోగులు 50 తులాల బంగారాన్ని పట్టుకున్నారు. అతను ఒక బ్యాంకి ఉద్యోగని విదేశీ గుర్తులు గల ఈ బంగారాన్ని తన బూట్లలో దాచి ఉంచాడని తెలుస్తున్నది.

వీరోర్ జిల్లాపరిషత్ విశిష్ట అక్షరాలు పేరుకలిగిన పొడుగు పరిపత్రం కట్టు కాలికర్ వాత్స,

బల్గేరియా నుంచి ఇండియాకు బంగాళాదుంప

ఒకకోటి పదిహేనులక్షల డాలర్లు లభించే అవకాశం

న్యూఢిల్లీ, డిసెంబరు 21— బల్గేరియా ప్రభుత్వం ఇస్తే ఒక కోటి పదిహేను లక్షల డాలర్ల బంగాళాదుంపలను కొనడానికి భారతప్రభుత్వం అంగీకరించింది.

నాల్గవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో ప్రారంభించే ప్రాజెక్టులకు కావలసిన యంత్ర సామగ్రి బల్గేరియా నుంచి కొనుగోలు చేయడానికి ఈ బంగాళాదుంపలను వినియోగిస్తారు.

ఈ బంగాళాదుంపలను వినియోగించుకోవడం, మేర్పాట్లపై ఒకవంగా చర్చలు జరిగినప్పటికీ ఒప్పందంపై సంతకాలు జరగలేదు. ఆర్థిక వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి ఎస్. ఆర్. రెడ్డి, బల్గేరియా ప్రభుత్వ పారిశ్రామిక పరిశ్రమల ఉపమంత్రి శ్రీ లిలోవ్ ఈ సందర్భంలో షరతులను ఖరారు కొరకు అక్కడే మకాం చేస్తున్నారు.

దుర్భిక్ష ప్రాంతాలకు ఆహార ధాన్యాల రవాణా

కలకత్తానుంచి వ్యాగన్‌ల ద్వారా త్వరితంగా జరుగుతున్నట్టు ప్రకటన

కలకత్తా, డిసెంబరు 26— రోజుకు నగటున 350 వ్యాగన్‌ల చొప్పున ఆహార ధాన్యాలను కలకత్తా నుంచి తూర్పు ఇండియా లోని దుర్భిక్ష ప్రాంతాలకు తరలిస్తున్నట్టు తూర్పు రైల్వే మండలం ప్రధాన కార్యాలయం ఒక ప్రకటనలో తెలియ చేసింది.

ఈ వ్యాగన్‌లలో ఎక్కువ భాగం ఉత్తర బీహార్, ఝార్ఖండ్ అనుకొని వున్న ప్రాంతాలకు పంపుతున్నవని, అని మూడు రోజులలో గమ్యస్థానం చేరుతున్నవని ఆ ప్రకటనలో తెలియ చేశారు.

కేంద్ర అధికారులకు, రైల్వే అధికారులకు మధ్య సమన్వయం కలదని కూడా ఆ ప్రకటనలో తెలియ చేశారు.

వైమానిక సిబ్బందికి ప్రశంసా పత్రాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 26— వైమానికదళం ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జున్‌సింగ్ గత సంవత్సరం సెప్టెంబర్‌లో పాకిస్తాన్‌తో పోరాటం జరిగినప్పుడు గణనీయమైన సేవలు చేసిన 28 మంది వైమానిక అధికారులకు, వైమానికోద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

వీరిలో ఒక సివిలియన్ అధికారి, పాకిస్తాన్ శత్రువు పొందిన ప్రధమ భారతీయ మహిళ స్క్వాడ్రన్ లీడర్ శ్రీమతి పద్మా మోహన్ కూడా వున్నారు.

గుంటూరుజిల్లా సమాచార కేంద్రంలో శ్రీ శాస్త్రి చిత్రపటం

రాష్ట్రమంత్రి శ్రీ గురుమూర్తిచే ఆవిష్కరణ

గుంటూరు, డిసెంబరు 26— రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ బి. బి. గురుమూర్తి నేటి సాయంత్రం జిల్లా సమాచార కేంద్రంలో స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

ప్రధాని ఇందిరాగాంధి, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగార్ల చిత్రపటాలు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మేడూరు వాగేశ్వరరావు ఆవిష్కరించారు.

జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి శ్రీ ఎన్. గోపాలకృష్ణమూర్తి మంత్రికి స్వాగతం చెప్పారు.

అభివృద్ధి పథకాలను, చతుర్థ ప్రణాళిక లక్ష్యాలను వివరిస్తూ ప్రసంగించిన బోర్డుమాజీ మంత్రి శ్రద్ధతో పరిశీలించారు.

ఆంధ్ర ప్రాంతంలో కౌలుదార్ల రికార్డుల తయారీకి ప్రత్యేక కృషి

—భూసంస్కరణల సంఘం సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 27 —

ఆంధ్ర ప్రాంతంలో కౌలుదారుల రికార్డులను తయారు చేయడానికి ప్రత్యేక కృషి జరపాలని ప్లానింగ్ కమిషన్‌కు చెందిన భూసంస్కరణల సంఘం గత అగస్టులో జాతీయాభివృద్ధి మండలికి సమర్పించిన నివేదికలో సూచించినది.

రికార్డులను పాత్యంగా తీసుకొనకపోగనే నివేదిక పేర్కొన్నది. అట్టి రికార్డులను రూపొందించడంలో సహాయపడడానికి త్రైపాక్షిక సంఘాలను ఏర్పాటుచేయాలనికూడా ఆ సంఘం సూచించింది.

తెలంగాణా ప్రాంతంలో కమతాల స్థిరీకరణ కార్యక్రమం త్వరితగతిన కొనసాగించాలని, ఆంధ్ర ప్రాంతంలోకూడా ప్రారంభించాలని ఆ కమిటీ సూచించింది. ఇందుకోసం చతుర్థ ప్రణాళికలో తగిన నిధులను కేటాయించాలనికూడా ఆ కమిటీ సిఫారసు చేసింది.

ఆంధ్రలో అసమర్థమైన కమతాలు పరిమితపట్టు పరిమితమైన ప్రయోజనాన్ని మాత్రమే కలిగి వున్నదని ఈ పట్టుపల్లపు సాగుభూమిలో 1.2 శాతం మాత్రమే బంగరు భూమి వుండగలదని ఆ సంఘం అభిప్రాయపడింది. మిగులుభూమినికూడా స్వాధీనపరచుకొనడం జరగలేదన్న అభిప్రాయాన్ని కూడా ఈ సంఘం వ్యక్తం చేసింది.

తెలంగాణాలో ప్రస్తుతం అమలులోవున్న హైదరాబాద్ పట్టంలో "పెక్కులోపాలు" కలవని ఆ సంఘం పేర్కొన్నది.

రక్షిత కౌలుదార్లకు కల్పించిన హక్కులు 134 వేలమంది వున్న సాధారణ కౌలుదార్లకు లేవని పేర్కొన్నారు.

పట్టంలోని నిబంధనలు గ్రామాధికారులలో సహా చాలామంది గ్రామీణ ప్రజలకు తెలియవని పేర్కొంటూ కౌలుదారీ పట్టాన్ని గురించి విస్తృత ప్రచారం జరగాలని, కింకిస్థాయి ఉద్యోగులకు దీనిని గురించి బోధించాలని కూడా ఆ కమిటీ సిఫారసు చేసింది.

ఆంధ్రప్రాంతంలో పట్టం అమలును గురించి ప్రస్తావిస్తూ సాధారణంగా కౌలుదార్లకు సమోదుచేయడం జరగలేదని పేర్కొన్నారు. సక్రమమైన కౌలు నిర్ణయం జరగవలసినదని కోరిక కౌలుదార్లు. లేదా భూమి దెబ్బతినడం వల్ల కౌలు తగ్గించడం వంటివిగా కోరిన వారి సంఖ్య కొద్ది మందులో మాత్రమే వుండగా ఈ పట్టాన్ని తొలగించాలనే కోరుతూ భూస్వాములు వంటివి దరఖాస్తులు చేసిన సంఖ్యలో వున్నవని కూడా ఆ కమిటీ తన నివేదికలో వెల్లడించింది.

ఆంధ్ర పట్టాక్రింద కౌలుదార్లు అనుభవిస్తున్న రక్షణ పై అంశంపై విచికిత్స కాగలదు.

సాధారణంగా ఇలాంటి శాస్త్రీయ పట్టాన్ని అమలుపరచడం కష్టం భూస్వాములు ప్రయోజనాలకు వ్యతిరేకంగా తమ హక్కులను కోరడానికి కౌలుదార్లలో ఉత్సాహం లేదా విశ్వాసాన్ని ఈ పట్టం కలిగించలేదని ఈ కమిటీవారు అభిప్రాయం వెలిబుచ్చారు.

ఈ కమిటీ చేసిన సూచనలన్నింటిలో శాస్త్రీ ప్రభుత్వం త్రోసివేయవచ్చింది వాటికి అనుగుణంగా కాలపరిమితి, పరిధులు కావలసి వున్నవి. ప్రస్తుతం గల అత్యవసర పరిస్థితి దృష్ట్యా శాస్త్రీ ప్రభుత్వం దీనిని తరించకపోతుంది.

ఆంధ్రప్రాంతంలో కౌలుదారులు సూచనగా గ్రామ రికార్డులలో నమోదు అయి వుండవలసిన పట్టా కౌలు చేస్తున్నట్టు సాక్ష్యం ఏమీ వుండదని అందువల్ల కౌలు విషయంలో గాని తమ భద్రత విషయంలో గాని పట్టు కట్టుబిట్టుగా వున్నట్టు భావించడంలేదని ఆ కమిటీ అభిప్రాయం వెలిబుచ్చింది.

కమతాల స్థిరీకరణకు సంబంధించినంతవరకు ద్వితీయ, తృతీయ ప్రణాళిక కాలంలో కమతాల స్థిరీకరణవల్ల మొత్తం 7.27 లక్షల ఎకరాలలో 36 వేల ఎకరాలు మాత్రమే మిగులు తేలినదని ఆ కమిటీ పేర్కొన్నది. ఇంత తక్కువ భూమివల్ల ప్రయోజనం ఏమి వుండదని కూడా ఆ కమిటీ పేర్కొన్నది.

సర్వే, సెటిల్‌మెంట్‌ల విషయంలో తెలంగాణాలో సర్వే పూర్తి అయినదని, అయితే చాలా సందర్భాలలో అది లోపభూయిష్టంగా వున్నదని ఆ కమిటీ అభిప్రాయపడింది.

రక్షిత కౌలుదార్ల అధీనంలో వాస్తవంగా ఎంత భూమి కలదని, ఎన్ని సందర్భాలలో వారు తాము కొనుగోలు చేస్తున్న భూమి వివరాలు ఎంత మంది రక్షిత కౌలుదార్లు స్వల్పదరంగా తమ భూములను భూస్వాములకు అప్పగించారు. అన్న అంశాలపై విడి, విడిగా సర్వే జరిపించాలని కూడా ఆ కమిటీ సూచించినది.

టెలిగ్రాఫ్ ఉద్యోగుల ఉద్యమం

పనివారల, అధికారుల పరస్పర విరుద్ధ ప్రకటనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 27— సిబ్బంది పక్ష మేరకే పని చేయాలన్న తంతి, తపాలా శాఖ పనివారల గత అర్ధరాత్రి నుంచి ప్రారంభించిన ఉద్యమం ఫలితంగా టెలిగ్రామ్స్ అందడంలో 12 నుంచి 48 గంటల వరకు జాప్యం జరుగుతున్నదని టెలిగ్రాఫ్ పనివారల సంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు.

తమ వేతనాల స్కేళ్ళను సవరించే విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న "మొండి" వైఖరికి నిరసనగా తమ కేంద్ర సంఘం ఆదేశానుసారం తాము ఈ చర్య గైకొన్నట్టు అయన చెప్పారు.

అయితే అతికారులు మాత్రం ఇందుకు పూర్తిగా విరుద్ధంగా చెబుతున్నారు. వని సమ్మెకాదు దెబ్బతినలేదని వారు వాదిస్తున్నారు.

పనివారల సమ్మె పరిశంగా పని దెబ్బతినకుండా చూడడానికి అదనపు టెలిగ్రాఫిస్టులను ప్రవేశపెట్టామని, అదనపు సిబ్బందిని నియమించామని అధికారులు చెబుతున్నారు.

టెలిగ్రాఫిస్టు పనిలో వున్న వ్యక్తి గంటకు 16 టెలిగ్రాంలను తీసుకుని అదేపని టెలిగ్రామ్‌లను పంపవలసి వున్నది కాని మామూలుగా అందుకు నాల్గింతలు ఎక్కువ పనిచేస్తున్నారు.

ఈ అదనపు పనికి వచ్చే టెలిగ్రాము రెండు సైఫర్ చొప్పున అయినట్లు వెళ్ళే టెలిగ్రామ్‌లు ఐదుగు సైఫర్ చొప్పున ఇస్తున్నారు.

గంటకు అన్ని టెలిగ్రాంలు ఎలా వస్తాయని ప్రశ్నించగా ప్రతి 28 మాటలు ఒక టెలిగ్రాంగా పరిగణించడం జరుగుతుందని టెలిగ్రాఫ్సు వివరించారు.

పాకిస్తాన్ స్వాధీనం చేసుకున్న 190 నౌకలు

తమ నౌకా కంపెనీలకు అమ్మివేసే యత్నం

కరాచీ, డిసెంబర్ 27— 1965 సెప్టెంబర్‌లో జరిగిన సాయుధ ఘర్షణలో స్వాధీనం చేసుకున్న 190 భారతీయ నౌకలను స్థానిక నౌకా కంపెనీలకు పాకిస్తాన్ ప్రభుత్వం విక్రయించనుంది.

ఈ నౌకలు 40 నుంచి 50 సంవత్సరాల పాతవి కలవి. ఇవి తూర్పు పాకిస్తాన్ నదీ జలరవాణా సంస్థ వినియోగానికి ఈ వరకే ఇవ్వబడినవి. ఈ నౌకలలో పట్టుకున్న సామగ్రిని వేలం ద్వారా ఈ వరకే విక్రయించడం జరిగింది.

ఇండియా పాకిస్తాన్‌తో ఈసంవత్సరంలో శాంతి చేసుకున్న ఒప్పందాన్ని అనుసరించి రెండేసి నౌకలను సవరించి మూర్చుకున్న తమపద్దనే ఉంచుకున్న ఇంకా కొన్ని మిగిలి ఉన్నాయి. వీటిని గురించి జరిగిన చర్చలు ఇంకనూ అసంపూర్ణంగానే ఉన్నాయి

పూరీ శంకరాచార్య ఆరోగ్యం అంత కంటే విగడాపడుతుండడం అందోళన వెలిబుచ్చుతూ, కేంద్ర మంత్రి కార్యవర్గం రాష్ట్రపతికొక టెలిగ్రాం పంపింది.

శ్రీ ఎస్. బి. గిరి ఇండిపెండెంట్‌గా అసెంబ్లీకి పోటీ

సికిందరాబాద్ నియోజకవర్గం నుంచి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 27— సికిందరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి హిందీ మజ్దూర్ సభ కార్యదర్శి శ్రీ ఎస్. బి. గిరి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయగలరని వెల్లడైంది ప్రకటించారు.

సికిందరాబాద్‌లో జరిగిన మజ్దూర్ సభ కార్యకర్తల, సానుభూతిపరుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తైకొన్నారు.

పూర్వపు హైదరాబాద్ స్టేట్ లో స్వాతంత్ర్య పోరాటంలో శ్రీ గిరి ప్రముఖ పాత్ర నిర్వహించారు.

రానున్న ఎన్నికలలో హ్యూమనిస్టుల పోటీ

హైదరాబాద్ లోకసభకు అభ్యర్థి నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ డిసెంబర్ 27 — రానున్న జనరల్ ఎన్నికలలో ప్రధానమైన నగరాల నుంచి పట్టణాలనుంచి హ్యూమనిస్టుల పోటీ చేయాలని అఖిలభారత హ్యూమనిస్టు పార్టీ నిర్ణయించింది. ఎన్నికల ప్రణాళికను తయారు చేస్తున్నారు.

పార్టీతరపున ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శ్రీ నాగేశ్వరరావు పోటీ చేస్తారు. యాకుత్‌పురా నుంచి శ్రీ ఎం. ఎస్. ఖాన్, కాంధార్ నుంచి శ్రీ ఎం. వెంకటరెడ్డి పోటీ చేస్తారు. హైదరాబాద్ నుంచి లోకసభకు డాక్టర్ కాల్‌దిలగ్, సికిందరాబాద్ నుంచి శ్రీ పి. నరసింగరావు పోటీ చేస్తారు.

నాగార్జున సాగర్‌లో కార్మికుల సమ్మె

హైదరాబాద్, డిసెంబర్ 27 — తమ వేతనాలను పెంచాలని కోరుతూ దక్షిణ విజయవాడలో కాకతీయ కార్మికులు 300 మంది నిన్నటినుంచి సమ్మెచేస్తున్నారు.

గోవధ నిషేధ సమస్యా పరిశీలనకు కమిటీ

నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి ద్వారకా పీఠాధిపతి శంకరాచార్య విజ్ఞప్తి

విజయవాడ డిసెంబర్ 27 —

గోవధ పూర్తి నిషేధాన్ని పరిశీలించడానికి నిరసనదీక్షలో ఉన్న పూరీ శంకరాచార్య, ఇతర సాధువులు ప్రాణాలు కాపాడడానికి ఒక కమిటీని ఏర్పరచవలసిందిగా ద్వారకా పీఠాధిపతి శంకరాచార్య నేడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతికి, ప్రధానికి, హోం మంత్రికి ద్వారకా పీఠాధిపతి శంకరాచార్య పంపిన టెలిగ్రాములో, ప్రభుత్వం అంగీకరించవలసిన, పశేసింగ్ కోర్కెలను ఆమోదిస్తూ ఒక కమిటీని వేయ నిర్దేశించి వంజాబ్‌లో శాంతి పరిపోషణకు పూనుకున్నప్పుడు అదే విధంగా న్యాయమైన పూరీ శంకరాచార్య కోర్కెలను ఆమోదించడం తగునని పాలకులు ప్రభుత్వం వెంటనే పూరీ శంకరాచార్య అధ్యక్షతన సమితి ప్రతినిధులతో కూడిన ఒక కమిటీని వేసి గోవధనిషేధ సమస్యను పరిశీలించవలసిందిగా పూరీ శంకరాచార్య ఇతర సాధువులు విజ్ఞప్తి ప్రాణాలు కాపాడాలని ద్వారకా పీఠాధిపతి కోరారు.

జయప్రకాశ్ నారాయణ్ ఆచార్య వినోబా భావేలను కూడా ప్రభుత్వం తమ ప్రతిపాదన అంగీకరించేలా ప్రయత్నించవలసిందిగా ఆయన అభ్యర్థించారు.

పూరీ శంకరాచార్య విసుగు

పూరీ, డిసెంబరు 27— సంత్ ఫతేసింగ్ దీక్షవల్ల, గోవధ నిషేధం సమస్యపై సాధువులు చేస్తున్న దీక్షవల్ల ప్రభుత్వం పైఖరిలోగల లోపాలు తమ సమస్య సాధనకు అవలంబిస్తున్న విధానాలను మార్చుకొనవలసి వచ్చేటట్టు చేస్తున్నవని పూరీ పీఠాధిపతి శంకరాచార్య నేడు ఒక పత్రికాప్రకటనలో వివరించారు.

శ్రీ శంకరాచార్య నేడు 33వ రోజుకూడా తమ నిరశనదీక్షను కొనసాగిస్తున్నారు.

అయితే తాము తమ లక్ష్యసాధనకోసం విద్రోహ కార్యలకుగాని, హింసాచర్యలకుగాని పాల్పడబోమని అయన అన్నారు.

సంత్ ఫతేసింగ్ దీక్ష విరమణపై వ్యాఖ్యానిస్తూ శంకరాచార్య ప్రభుత్వం సంత్ కోర్కెలను సూచికి సూత్రపాతమును ఆమోదించినప్పుడే దీక్ష విరమణ జరిగినదని వివరించారు.

ప్రభుత్వం కనీసం తనతో సంప్రదించుటకు కూడా సమ్మతించడంలేదని, హింసాచర్యలకు ప్రభుత్వం భయపడుతున్నదని శంకరాచార్య తెలియజేశారు.

హోం మంత్రి శ్రీ నందన్‌కు శ్రీ గోల్వాల్కర్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 — గోవధ కేంద్రం విధించిన నిషేధాన్ని పరిశీలించి, పూరీ శంకరాచార్య, ప్రణవ్రత బ్రహ్మచారి ప్రాణాలను కాపాడవలసిందిగా హోం మంత్రి శ్రీ నందన్‌కు ఆర్. ఎస్. ఎస్. అధినాయకుడు శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్ నేడు విజ్ఞప్తి చేశారు.

ప్రణవ్రత బ్రహ్మచారి విడుచుచున్న తర్వాత శ్రీ గోల్వాల్కర్ ఇక్కడ పత్రికలకు వివరించారు.

440మంది అరెస్టు

గోవధ నిషేధాన్ని కోరుతున్న 440 మందిని నేడు రాజధానిలో పోలీసులు తీసుకొన్నారు. వీరిలో ఒక ఉపాధ్యాయుడు, ఇద్దరు విద్యార్థులు ఉన్నారు. పిలిభీత్ నుంచి వచ్చిన వారిని అరెస్టు చేయడం జరిగింది.

మావోసేటుంగ్ 73వ జన్మదినోత్సవం

చైనీస్ పత్రికల మౌనం

పీకింగ్, డిసెంబర్ 26—మావోసేటుంగ్ 73 వ జన్మదినోత్సవం పండుగ, నేడు బహిరంగంగా పెద్ద ఉత్సవం జరగలేదు, చైనా పత్రికలు కూడా దాన్ని గురించి ప్రస్తావించలేదు.

మావో జన్మదినోత్సవాన్ని పెద్దఎత్తున జరపవలసిందిగా రెడ్‌గార్డు విజ్ఞప్తి చేసినప్పటికి చైనా కమ్యూనిస్టు నాయకుల జన్మదినోత్సవాలను అధికార రీత్యా జరపకూడదన్న సంప్రదాయాన్ని పాటించారు.

మావోసేటుంగ్ డిసెంబర్ 26 తేదీన జన్మించినట్లు ప్రచారంలో వున్నప్పటికి తన జన్మదినం 26 కు ముందేనని కొన్ని పుస్తకాలలో మావో స్వయంగా పేర్కొన్నారు.

మావో కార్యక్రమాన్ని ముందుగా ఎన్నడూ ప్రచురించే అలవాటు లేదు, ఇంకా అయన ఎక్కడ గడుపుతున్నదీ ఎవరికీ తెలియదు.

మావో తన జన్మదినోత్సవాన్ని ఎక్కడ జరుపుకుంటున్నదీ అధికార ప్రతినిధి వెల్లడించలేదు

"మావో సేటుంగ్ పట్ల ప్రపంచ ప్రజల ప్రేమాభిమానాలు" అనే శీర్షిక క్రింద పీపుల్స్ డెయిలీ ఒక పెద్ద వ్యాసం ప్రచురించింది. అయితే అయన జన్మదినోత్సవాన్ని గురించి కాని అయన ప్రస్తుత కార్యక్రమాన్ని గురించి కాని ప్రస్తావించలేదు.

షాపు ఉద్యోగుల వేతనాల హెచ్చింపు

రాష్ట్రసమాజ్య ఏడవ వార్షికసభ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 28 — గుమాస్తాల ప్రస్తుత వేతనాలను 50 శాతం పెంచాలని యజమానులకు విజ్ఞప్తి చేస్తూ ఆంధ్రప్రదేశ్ షాపు ఉద్యోగుల సమాజ్య ఏడవ వార్షిక మహాసభ నిన్న విజ్ఞప్తి చేసింది.

ఈ మహాసభకు ఉద్యోగుల సమాజ్య అధ్యక్షుడు శ్రీ కిశోరీలాల్ అధ్యక్షతన కాస్ట్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో జరిగింది.

ఇన్‌స్పెక్టర్స్ రుసుంతో రెట్టింపు చేయాలని, మూసివేసే కాలాన్ని పెంచి ఆదాయం జరపాలని కోరుతూ మరొక తీర్మానం చేసింది.

దుకాణాలలో ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్, ఇన్సూరెన్సు, పారిశ్రామిక గృహ నిర్మాణాలు వర్తింప జేయాలని, కనీస వేతనాల బోర్డును నియమించాలని తీర్మానాలు చేశారు.

గుమాస్తాలకు ఏడాదికి మూడుమాసాల బోనస్ ఇవ్వాలని, కార్మిక శాఖ సంఘంలోనికి ప్రాతినిధ్యం పుంజుకోవాలని కూడా అయన సూచించారు.

ఆంధ్రప్రదేశ్ షాపు, ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టాన్ని రూపొందించినందుకు ఈ మహాసభ రాష్ట్రప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేసింది.

సమాజ్య ప్రధాన కార్యదర్శి శ్రీ వెంకటం రామదేవ్ ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. శ్రీ టి. వెంకటేశం వివిధ తీర్మానాలను

పైరులకువచ్చే తెగుళ్ల నివారణకు నూతన విధానాలు కనుగొనాలి"

— శాస్త్రజ్ఞులకు శ్రీ సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 27—

ఎక్కువ రాలుబడి నిచ్చే విత్తనాల విషయంలో తెగుళ్ళ నిరోధానికి సాధ్యమైన చర్యలు గైకొనాలని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు విజ్ఞప్తి చేశారు.

ఇలాంటి విత్తనాల అభివృద్ధి తక్కువ అర్థంతో కూడినట్టిదని అయన అన్నారు.

చిన్న చిన్న తమతాలు, తక్కువ వనరులగల ఇండియా వంటి దేశంలో దీనికి నివారణకు పరిపక్వమైన పద్ధతులను ఉపయోగించాలని అయన వివరించారు.

భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ, తెగుళ్ళ నివారణ పంతం పరిపక్వ యాజమాన్యాన్ని ఏర్పాటు చేయబడిన ఒక అంతర్జాతీయ గోష్ఠిలో సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ ఈ విషయాన్ని తెలియ జేశారు.

అమెరికా, జపాన్ దేశాలతో సహా, 12 దేశాలనుంచి, 30 మందికి పైగా ప్రముఖ శాస్త్రవేత్తలు ఈ గోష్ఠిలో పాల్గొంటున్నారు.

ఇండియాలో మొట్టమొదటిసారిగా జరుగుతున్న ఈ గోష్ఠి ఆదివారం వరకు జరుగుతుంది. ద

బలమైన ప్రతిపక్షం సంస్థాపనావశ్యకత

—తిరుపతిలో ఆచార్య రంగా వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) తిరుపతి డిసెంబరు 27—

కేంద్రంలోను, రాష్ట్రాలలోను బలమైన ప్రతిపక్షాన్ని ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతగానో కలదని, దీనిని గుర్తించకపోతే అఖిలభారత స్వతంత్ర పార్టీ అధ్యక్షులు ఆచార్య ఎన్.జి.రంగా మొన్న ఇక్కడ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కరువుసీమలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారం ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

తిరువతి, డిసెంబరు 27— తిరువతి, కాళహస్తి, పుత్తూరు నియోజకవర్గాలలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారం ప్రారంభమైనది. తిరువతి నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థిగా వున్న శ్రీ వి.ఎస్. సుబ్బారెడ్డి మొన్న తిరుమలకొండకు వెళ్లి శ్రీ వెంకటేశ్వరుని దర్శనం చేసుకొని ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ నియోజకవర్గంలో స్వతంత్రపార్టీ మాత్రమే పోటీ చేస్తున్నది.

కాళహస్తిలో కాంగ్రెసు అభ్యర్థి కాళ్ళ మంత్రి శ్రీ అద్దూరి బసిశాయిరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ఎప్పటి వలెనే చేస్తున్నారు. కాంగ్రెసు టిక్కెట్టుకోసం ఆశించి పెద్ద నిరాశలైన శ్రీ బొజ్జాగడ్డ మన్నారెడ్డి ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. అతనివాద కమ్యూనిస్టులు కూడా ఈ స్థానంలో అభ్యర్థిని బలపెట్టుకున్నారు.

పుత్తూరు నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నారాయణరెడ్డి వెనుక ఆ స్థానంలో గెలిచారు. ఇక్కడ శ్రీ నారాయణరెడ్డి పోటీగా మితవాద కమ్యూనిస్టులు శ్రీ అయ్యమ్మ నిలబడుతున్నారు. స్వతంత్రపార్టీ కమ్యూనిస్టు అభ్యర్థి బరిలో నిలబడుతున్నది. అతివాద కమ్యూనిస్టులు కూడా ఈ స్థానంలో తమ అభ్యర్థిని నిలబెట్టారు.

కత్తవేడు నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నారాయణయ్య స్వతంత్రపార్టీ తరపున ఒక అభ్యర్థిని నిలబెట్టారు. మితవాద కమ్యూనిస్టులు కూడా తమ అభ్యర్థిని నిలబెట్టారు. 62 ఎన్నికలలో ఇప్పుడు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నారాయణయ్య స్వతంత్రపార్టీ అభ్యర్థిపై రెండువందల ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. అప్పట్లో ఓడిపోయిన స్వతంత్రపార్టీ అభ్యర్థే ఈసారి పోటీ చేస్తున్నారు.

ఈ జిల్లాలోని పడమటి తాలూకాలలో ఇంకా ఎన్నికల వాతావరణం పూర్తిగా ఒక స్వరూపానికి రాలేదు. సుదనపల్లి, జిన్నూరు, పలమనేరు నియోజకవర్గాలలో ఇంకా కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించలేకపోవడం దీనికి ప్రధాన కారణం.

రాజోలు

కాకినాడ, డిసెంబరు 27—ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పశ్చిమ పారిశ్రామిక, వాణిజ్య శాఖల మంత్రి శ్రీ రోళ్ల రామస్వామి నాయుడు కాకినాడ రెండురోజుల పర్యటనకు బయలుదేరారు. మిలిపురం హైస్కూలు ఆవరణలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో అతను పాల్గొన్నారు. పశ్చిమ అధ్యక్షత వహిస్తూ శ్రీ రామలింగయ్య కాంగ్రెసు విజయానికి కార్యకర్తలు పంచుకోవలసి, ఓటర్లను సమీపించవలసిన ఉన్నారని పేర్కొనారు.

మంత్రి శ్రీ రామస్వామి నందేశమిస్తూ వ్యక్తుల ప్రాబల్యంకంటె పంచ్ సూత్రమును, ఎవరికి ఓటు యిచ్చినా కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించడం మన కర్తవ్యమనే ధ్యేయంతో కృషిచేయవలెనని కోరారు. శ్రీ మన్న జగన్నాథరావు కూడా మాట్లాడారు.

రేపల్లె

రేపల్లె, డిసెంబరు 27— ఈ నియోజకవర్గానికి కాంగ్రెసు తరపున అభ్యర్థి శ్రీ ఎడం వెన్నయ్య నియోజకవర్గంలోని ఓటర్లను కలుసుకోవడంతో ఎన్నికల సందడి ప్రారంభమయినది. శ్రీ వెన్నయ్యకు మొన్న రేపల్లె స్టేషన్‌వద్ద పెద్దఎత్తున స్వాగతం ఇచ్చారు. ఈ నియోజకవర్గంలో మొత్తం 82 వేలమంది ఓటర్లు వున్నారు. గత ఎన్నికలకంటె అయిదు వేలమంది ఓటర్లు హెచ్చు.

సత్తెనపల్లి

గుంటూరు, డిసెంబరు 27— గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారం పెద్దయెత్తున ప్రారంభమయినది. 25 వ తేదీ సాయంత్రం పుర వీధులలో ఊరేగింపు ఒకటి, పట్టణ బస్టాండు వద్ద బహిరంగ సభ జరిగినవి. శ్రీయుతులు యాసారపు రామయ్య, వెంగళ్ళ వెంకటేశ్వర్లు మొదలగు ప్రముఖులు కాంగ్రెసు పట్టణ యువజన కాంగ్రెసు కార్యదర్శి బాల్యాలు కమిటి అధ్యక్షులు శ్రీ వెంకటి వెంకట్ ఇతరులు ప్రసంగించారు.

ఇంతవరకు జరిగిన జనరల్ ఎన్నికలకు ఈ నియోజకవర్గానికి సంబంధించిన వారి కాంగ్రెసు టిక్కెట్టు రాలేదు. ఈసారి సత్తెనపల్లి తంబాయి కమిటి మాజీ అధ్యక్షులు, అప్పూరి సర్వారావు శ్రీ మామిళ్లపల్లి నరసింహారావును అసెంబ్లీకి కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించారు.

ఎన్నికల కార్యాలయంవద్ద కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఏ. శ్రీరామమూర్తి ఇండా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని డాక్టరు తురగా సుబ్బారావు కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. డాక్టరు పి.హెచ్. కృష్ణమూర్తి అధ్యక్షత వహించిన సభలో శ్రీయుతులు శ్రీరామారెడ్డి, తురగా సుబ్బారావు, డా. కె.వి. బ్రహ్మయ్య, కొమ్మనబోయిన రామయ్య, డాక్టరు పి. భద్రిరాజు, బార్ వెంకటేశ్వర్లు, వెంకటపతి వెంకటరావు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ వెంగళ్ల వెంకటేశ్వర్లు కృతజ్ఞతాభివందనంతో సభ జయప్రదంగా ముగిసినది.

ఆహారదాన్యాల దొంగరవాణా

అరికట్టడానికి చర్యలు

గైకొంటున్నట్టు పశ్చిమగోదావరి కలెక్టరు వెల్లడి

తాడేపల్లిగూడెం, డిసెంబరు 27— పశ్చిమగోదావరి జిల్లానుంచి తూర్పుగోదావరిజిల్లాకు అరిగే అక్రమ ధాన్యాల దొంగరవాణా అరికట్టేందుకై సక్రమమయిన చర్యలు తీసుకొంటున్నట్టుగా జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం పత్రికా విలేకరులతో పేర్కొన్నారు. గోదావరిపైన జరిగే రవాణాను పసిగట్టి పట్టుకునేందుకై మోటారు స్టీమరు ఏర్పాటు కూడా పనిచేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పశ్చిమగోదావరిజిల్లా రైతులిల్లర్ల సమావేశంలోను, ఆహారధాన్యాల కొనుగోళ్ల పరిశీలన సమావేశంలోను పాల్గొనడానికి తాడేపల్లిగూడెం వచ్చిన కలెక్టరు ప్రసంగించారు.

కర్నూలులో కాంగ్రెసు ఎన్నికల ప్రచార కార్యాలయానికి కేంద్ర మంత్రి శ్రీ సంజీవయ్య ప్రారంభోత్సవం చేశారు

ఇంజినీరింగ్ శాస్త్రంలో నూతన పరిణామాలు

ఆకళింపుకొనవలెనని నరసరావుపేట సభలో శ్రీ నరసింహారావు నాయుడు హితవు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నరసరావుపేట, డిసెంబరు 17—

ఇంజినీరింగ్ శాస్త్రంలో వస్తున్న నూతన పరిణామాలను ఆకళింపు చేసుకొని ఎప్పటికప్పుడు తమ పాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొనవలెనని మొన్న ఇక్కడ జిల్లా ఇంజనీర్ల సభలో ఓగోలు డివిజన్ రహదార్లు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ పి. నరసింహారావు నాయుడు హితవు పలికారు.

యువ ఇంజనీర్ల ఆలోచనలను శిక్షణం చేయవలెనని, పేదవాళ్ళకి, దేశక్షేమానికి ఉపయోగపడే కృషి జరగవలెనని అన్నారు. విద్యార్థులకి, ఉపాధ్యాయులకి, సామర్థ్యానికి అనుగుణంగా వారు అభివృద్ధి చెందడానికి తగిన అవకాశాలు కల్పించవలెనన్నారు. అప్పుడే అతని వికాసానికి, యంత్రాలకు సౌకర్యపడడానికి దోహదం కాగలదని ఆయన వివరించారు.

ఉన్నత పదవులను దుర్వినియోగం చేయడానికి ప్రయత్నించడం తగదని, ఉద్యోగ నిర్వహణపాపర్యం, అర్హతలను ప్రమాణంగా నిర్ణయించుకొన్నాము గనుక వాటిని ఉల్లంఘించడం శాస్త్రానికి అపకారం చేయడమేనని శ్రీ నరసింహారావు అన్నారు. ధైర్యం, ఆత్మస్థయిర్యం, కృతజ్ఞతయం ఇంజనీర్లకు ముఖ్యమని ఆయన చెప్పారు.

ప్రజలలో స్థిరపడిన వదంతి నిజాలన్ని పరిశీలించి సత్యాన్ని గ్రహించడం అర్థంచేసుకొంటే మానవ సూత్రాలను, సిద్ధాంతాలను తూచ్ప్రతిపాదించదగినవి, ఇంజనీరింగ్ ఒక కళ అని, దీనిలో ఆలోచనలకు సంబంధించినవి, ఇవ్వవలసినవి అనేవి ఉన్నవని ఆయన తెలియచేశారు.

డిగ్రీ, డిప్లొమా హోల్డర్ల మధ్య ప్రమోషన్ విషయంలో 1:2 నిష్పత్తిని అధికంగా అనుసరించవలెనని ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను కోరతామని సభకు తీర్మానించారు.

తమ వంతుకి మానవ సంపత్సరం అధ్యక్షులుగా శ్రీ నరసింహారావునాయుడు, కార్యదర్శిగా శ్రీ వి. సాంబమూర్తి, కోశాధికారిగా శ్రీ బి. హనుమంతరావును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

భార్యను చంపినందుకు పదిఏళ్ళ కఠినశిక్ష

గిరిపురం ఖూనీ కేసులో జిల్లా సెషన్సు జడ్జి తీర్పు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 27— విజయవాడ గిరిపురం ఖూనీ కేసులో నిందితుడు గూడి కామ్, తనభార్య మరియమ్మను ఖూనీ చేసినందుకు పదిసంవత్సరాలు కఠినశిక్ష విధిస్తూ, కృష్ణాజిల్లా సెషన్సు జడ్జి శ్రీ వి. రామస్వామి శుక్రవారం తీర్పు చెప్పారు.

ఖూనీ అయిన భార్య మరియమ్మను 1948 అక్టోబరు నెలమొదట తేదీన తన స్వంత ఇంటిలో ఖూనీ చేశారు.

పట్టణ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎస్. వి. నరసింహారావునాయుడు అర్జీదారుగా, ఎన్‌స్పెక్టర్ శ్రీ ఎం. అప్పారావు సహకారంతో డిటెక్టివ్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. వెంకటరత్నం దర్యాప్తు కొనసాగించి కేసు దాఖలు చేశారు.

శ్రీ మండలి శ్రీనివాసరావు, శ్రీ కోకా కోటేశ్వరరావు ముద్దాయి తరపున, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ గాదిరెడ్డి బ్రహ్మయ్య ప్రభుత్వం తరపున వాదించారు.

విద్యార్థుల శ్రమదానం

గుడివాడ, డిసెంబరు 27— గుడివాడ మండలి దొండపాడు అప్పర్ ప్రయివేటు స్కూల్ విద్యార్థులు, ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఉప్పాటి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో మొన్న ఇరికోత కోయడం ద్వారా శ్రమదానం చేసి రు 116 ఆదాయం సంపాదించారు.

ఈ డబ్బుతో వీరు తమ పాఠశాల ఆవరణంలో జాతీయ జండా ఆవిష్కరణకోసం ఉక్కు స్తంభాన్ని ప్రతిష్ఠాపనచేసుకొన్నారు.

ప్రమాదం వల్ల విజయవాడలోని ఏలూరు కాల్వలో పడిపోయిన లారీ

ప్రయివేటు స్కూళ్ళపై ప్రభుత్వం కంట్రోల్

సడలింపుకు రాష్ట్ర సాంకేతికమహాసభ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, డిసెంబరు 27—

ప్రయివేటు విద్యా సంస్థలపై ప్రభుత్వం కంట్రోల్‌ను విధించవలెనని మొన్న ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ కమర్షియల్ ఇన్‌స్టిట్యూట్స్ ప్రథమ వార్షిక మహాసభలో విజ్ఞప్తి చేశారు.

కృష్ణాజిల్లా విద్యాధికారి శ్రీ ఆర్. చక్రధరరావు సభను ప్రారంభిస్తూ ప్రభుత్వం పాఠశాలలో కంటె ప్రయివేటు కళాశాలలో పాఠ్యపుస్తకాలు మంచి చేతనాన్ని అలవరచడంవల్ల, షార్టుహాండ్ రిస్టు గ్రాంతం ప్రభుత్వం కాలంలో ఏర్పడిన ఉన్నదని చెప్పారు. పార్టీ మీరంగా అభివృద్ధి చెందుతున్న ఈనాడు ఈ సాంకేతిక విద్య తెలిసిన వారి అవసరం ఎక్కువగా వుంటుందని, ఈ విద్యను బోధించేవారు ఇది గుర్తించి స్థాయి తగ్గకుండా విద్యార్థులను తయారు చేయవలెనని ఆయన విజ్ఞప్తి చేశారు.

సభకు శ్రీ కేమూరి నారాయణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ కటవర్తి పాండురంగారావు ప్రసంగించి సదిన కంటే ఆశ కలిగినారు. శ్రీ డి. సత్యనాథరావు మహాసభకు ప్రాధాన్యతను వివరించారు.

మ్యూజియం ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. డి. ఎస్. పరియమ్ మాట్లాడుతూ, ప్రస్తుతం తెలుగు పాఠ్యపుస్తకాలు అభివృద్ధి చెందవలసిన అవసరం కాత్యాయిని గుర్తించవలెనని అన్నారు. శ్రీ ఏ. ఎస్. శాస్త్రి ఇన్‌స్టిట్యూట్స్ ప్రతి సంవత్సరం రిమ్మాలు, ప్రభుత్వ అప్రూవల్ పొందడం మర్చి, ఇన్‌స్టిట్యూట్సు కాయంగా గుర్తించ ఇవ్వవలెనన్నారు.

శ్రీ వి. వి. రమణమూర్తి ఉపన్యసించిన పిదప ఆత్మీయసంఘం అధ్యక్షులు శ్రీ ఎం. హనుమంతరావు ప్రసంగిస్తూ పాఠశాలలో నేర్చుకున్నవారికి ప్రభుత్వం కాలంలో వరైన చేతనాన్ని లభించినపుడే దేశంలో ఎక్కువమంది ఈ విద్యల్లో స్వామోహపడగలరని, అప్పుడే అభివృద్ధికి అవకాశం ఉండదని తెలిపారు.

శ్రీ ఊరంకి సూర్యనారాయణ ప్రసంగిస్తూ, తెలుగు పైకుడు కీ బోర్డుగురించి 1952 లో పేర్కొనిన కమిటీ పిటిషన్ పనిచేసినదని, ఆ తరువాత ప్రభుత్వం దానిని త్రోసివేసినదని, ఆ తరువాత ఒక కమిటీ ఏర్పడి, ఒకే కమ్ పమర్పించడం జరిగినదని, దీనిపరిశీలించి తెలుగు పైప్ మీవన్ను వస్తున్నదని మంత్రులు ప్రకటించి మాత్రం వస్తున్నాయని, ఈ సూత్రపాత 1935 లో ప్రారంభించిన ఉద్యమం ఇంకా ఎన్ తకాలం జరగవలసి వుంటుందో చెప్పలేమని, ఈ విషయంలో విద్యాధికారులు కృషి చేయవలెనని ఆయన చెప్పారు. శ్రీ కె. కోటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

ఆకాశవాణి

గురువారం, డిసెంబర్ 29

విజయవాడ

357.1 మీ (840 కిలో సైకిళ్లు)

ఉ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని, 6.15 సూక్తిముక్తావళి, 6.50 జానపద గీతం, 6.55 విరామ సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతమంజరి లక్ష్మి, 7.45 జవహర్ వాణి 8.30 అల్లారు పిల్లలకు: నాదస్వరం: మ 11.45 సూర్యమిక పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే), 1.00 సంగీతమంజరి లక్ష్మి 1.50 తెలుగులో వార్తలు సా 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 గ్రామలక్ష్మి, బాలవిహార్ (హైదరాబాద్ నుంచి రిలే), 6.05 వాద్యబృందం, 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, 6.30 వందనీయులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 దీప, 7.45 చిత్రతరంగిణి, 8.20 విశ్రామసంగీతం, 8.30 సంగీతోత్సవం 10.35 జనగణమన, ప్రసారం సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలో సైకిళ్లు)

ఉ 6.00 వందేమాతరం, మంగళధ్వని 6.10 భక్తిరంజని (విజయవాడ నుంచి రిలే), 6.45 సూక్తిముక్తావళి, 6.50 వాద్యగోష్ఠి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 విజయవాడ వలె, 7.45 సుగంధసంగీత్ 8.30 విజయవాడవలె, మ 11.45 సూర్యమిక పాఠశాలలకు (విజయవాడనుంచి రిలే) 12.30 కార్మికుల కార్యక్రమం, 1.40 చిత్రగీతి, 1.50 తెలుగులో వార్తలు, 2.00 సుగంధసంగీత్, 2.20 డి. ఆర్. పార్థసారథి సా 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 గ్రామలక్ష్మి 5.50 బాలవిహార్, 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం, 6.30 వ్యవసాయక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 దీప (విజయవాడ నుంచి రిలే), 7.20 భక్తిరంజని (విజయవాడ నుంచి రిలే), 7.45 రాగం, తానం, పల్లవి, 8.30 రేడియో న్యూస్‌రీల్ (ఢిల్లీ నుంచి రిలే), 8.40 లలిత సంగీత్ 10.40 వాతావరణ సూచన, జనగణమన, ప్రసారం సమాప్తి.

హైదరాబాద్—బి

89.42 మీ (3355 కిలో సైకిళ్లు)

ఉ 6.00 హైదరాబాద్ ఎ వలె, మ 11.45 హైదరాబాద్ ఎ వలె, 12.30 హైదరాబాద్ ఎ వలె, 1.00 తె, ఆ జనేయులు: వీణ సా 5.30 హైదరాబాద్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ ఎ వలె, 9.30 విరామసంగీతం (ఢిల్లీ నుంచి రిలే), 10.40 వాతావరణ సూచన, జనగణమన, ప్రసారం సమాప్తి.

మద్రాస్—ఎ

416.7 మీ (720 కిలో సైకిళ్లు)

ఉ 6.00 వందేమాతరం, మంగళధ్వని, 6.40 జానపద గీతం, 6.45 వంగీతామృతం, 7.30 రాగం, తానం, పల్లవి, 8.15 ఎం. ఎస్. కాంత, 8.45 గీతమంజరి, 9.15 ఎ. వి. సుబ్రహ్మణ్యం మ 12.00 కార్మికుల కార్యక్రమం, 1.00 ఎం. ఎస్. కాంత 1.30 వాద్య గోష్ఠి, 1.45 చిత్రగానం, సా 5.30 సంగీతమంజరి, 6.00 విరామ సంగీతం, 6.15 వంగీతోత్సవం 7.00 వ్యవసాయదారులకు, 9.30 సంగీతోత్సవం, 12.00 జనగణమన, ప్రసారం సమాప్తి.

మద్రాస్—బి

211.3 మీ (1420 కిలో సైకిళ్లు)

ఉ 6.00 మద్రాస్ ఎ వలె, 6.45 మద్రాసు ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతమంజరి, 7.30 మద్రాస్ ఎ వలె. మ 1.50 తెలుగులో వార్తలు 2.00 మహిళామండలి, సా 6.20 స్థానిక ప్రకటనలు. వాణిజ్యవార్తలు 6.45 తాళవాద్యకచేరి 7.00 తెలుగులో వార్తలు 7.15 వాద్యసంగీతం, 8.15 అంజలి, 8.30 రేడియో న్యూస్‌రీల్, 8.45 వాద్యసంగీతం 9.20 విశ్రామసంగీతం, 10.35 జనగణమన సూచన. జనగణమన ప్రసారం సమాప్తి.

ముద్దాయి నరసింగరావు

ద్వారపూడి వద్ద రైలులో స్త్రీ హత్య

రైల్వేపోలీసు శాఖవారు ముద్దాయిని పట్టుకున్న వైనం వివరాలు

విజయవాడ, డిసెంబరు 27 ద్వారపూడి వద్ద గడచిన ఆగస్టు నెలకు తేదీనాడు హావ్రా-మద్రాసు ఆరవ ఎక్స్‌ప్రెస్‌లో జరిగిన స్త్రీ హత్య కేసులో ముద్దాయిని ఈనెల 21 న తేదీన అనకాపల్లి మున్సిఫ్ మేజిస్ట్రేటు వద్దకు కమిట్ చేశారు.

ముద్దాయి పేరు వీరభద్ర నరసింగరావు అనే గుమ్మడి అప్పారావు. అతను విశాఖపట్టణం జిల్లా గోపాలపట్నానికి చెందినవాడు. ఇతడు, గోదావరిజిల్లా మధ్య రకరకాల పేర్లతో తిరుగుతూ, ఎన్నో నేరాలు చేశాడు. దొంగతనాలకు అప్పటికి 21 సార్లు శిక్షలు పొందాడు.

వేరవరికోరవలసిన అధికారులు తమ తెలివితేటలను సరిగా వినియోగిస్తే, తప్పుదారిలో పోకుండా నిర్మాణ పద్ధతి ప్రకారంతో వరిస్తే ఎంత క్లిష్టమైన కేసు అయినా అయితే పిట్టు పోతుందనడానికి ఈ ముద్దాయిని పట్టుకున్న తీరుతమే నిదర్శనం. ఒక చిన్న ప్లాట్‌ఫారంలో ఒక్కసారి ప్రయోగదారుపైన నేరాన్ని పెట్టి ఇస్తు ది. ఈ కేసులో దొరికిన ఒక్క ఒక చిన్న చేరుమాణ మాత్రమే. దానితో అందరికీ అయిపు తగిలింది.

ఆగస్టు నెలనుకేది రాత్రి పద్దాంద్వారపూడి స్టేషన్ పరిధిలో ముద్దాయి ఎక్స్‌ప్రెస్ మూవ తరగతి పెట్టెలో మరుగు దొడ్డిలో ఒక రాణ్ణ అనే 25 వ వత్సరాల వయస్సుగల స్త్రీ గొంతు నులిమి చంపి వేసినట్టు పోలీసు వారి కథనం. ఆ స్త్రీ ముక్కుకు, చెవులకు బంగారపు వస్తువులను బలవంతంగా లాగివేయబడ్డాయి. అయితే, పాత్యదారులేమీ లేవు.

విజయవాడ, రైల్వే పోలీసు శాఖకు చెందిన దివ్యాటి మూడవ తెలుగు శ్రీ పి. వి. ఎం. కృష్ణారావు, శ్రీయుతులు ఏ. దివకరం (వాల్తేరు ఐ ఆర్. పి), జి. ఎస్. ఎస్. శాస్త్రి (ఆర్. పి. ఎస్. ఐ వాల్తేరు) పాల్గొనగా సేకరణ దర్యాప్తు చేశారు. ముద్దాయి గొంతు బిగించి చంపడానికి ఉపయోగించిన వేలి గుడ్డ ఆధారాలకి లభించింది. ఇదివరకు ఇలాంటి కేసులు ఆంధ్రదేశంలో జరగలేదు.

ముద్దాయి వీరభద్ర నరసింగరావు మద్రాసు ట్రిప్లికేన్ లో ఒక రకమైన ఇద్దరు పెళ్ళాలు ముద్దాయి ఉపయోగపడి ఇటీవల వెళ్లగా అతను పిలాపాలో తీసుకుంటూన్న ఒక ఫొటో దొరకింది. ఫిలాపాలో ఫొటో స్టూడియోలో విజయవాడలో కిరణ్ అనే

"విదేశీ సహాయంపై ఆధారపడే వైఖరి మారాలి" - సంజీవయ్య హెచ్చరిక

ఎర్రాకులం, డిసెంబర్ 27—

విదేశీ సహాయంపై హెచ్చుగా ఆధారపడే వైఖరి నేటికీ కొనసాగుతున్నదని, ఈ దృక్పథంలో మార్పు రావడం అవసరమని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్య సూచించారు.

భారతీయ ప్రమాణాల పదవ వదమ్మకు విచ్చ్ శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహిస్తూ ఉత్పత్తికి సంబంధించిన అన్నిస్థాయిలలోను ప్రమాణాలను పాటించడానికి తీవ్రంగా కృషి జరగాలన్నారు.

ఈ వదమ్మకు కేరళ గవర్నర్ శ్రీ భగవాన్ సాహే ప్రారంభోత్సవం చేశారు.

తొలిదినంలో శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ మన పారిశ్రామిక స్థోమత పూర్తిగా వినియోగించుకొనడానికి, మనదేశంలోని సాంకేతిక నిపుణులను ఉపయోగించుకొనడానికి గట్టి కర్యలు అవసరమన్నారు.

మనదేశపారిశ్రామిక ప్రక్యాన్నాయ పరిశ్రమల్లు చేయడానికి పరిమితి వున్నదని, అందుకే యంత్రాల విడిభాగాలవంటి వాటి ఉత్పత్తికి విశేషంగా ఆవకాశాలున్నవని ఆయన చెప్పారు.

దిగుమతులకు ప్రత్యామ్నాయపు పరిశ్రమలు చేయడంలోను, దేశంలోని పారిశ్రామిక స్థోమతను హెచ్చుగా వినియోగానికి కేరళం లోను భారతీయ ప్రమాణాల సంస్థ గణనీయమైన పాత్ర వహించగలదని ఆయన చెప్పారు.

వ్యవసాయ రంగంలో స్వయంపోషకత్వం సాధించడానికి అవశ్యకతను గురించి శ్రీ సంజీవయ్య వివరిస్తూ ప్రమాణాల స్థిరీకరణ కర్యల్లో కృషి తగ్గించుకోవడానికి, వ్యవసాయ దమనుల ఎగుమతులను పెంపొందించడానికి దోహదపడతాయని తెలిపారు.

వ్యవసాయ పరిశోధనా, విద్యాలయాల ఎదుట, తమకర మైనవాటికి భారతీయ ప్రమాణాలను కొన్ని ప్రమాణాలను రూపొందించడం హర్షదాయకమని ఆయన అన్నారు.



కొల్లిపర రాఘవేంద్ర ప్రసాదరావు వయస్సు: 22 సం. B E. (Hons) వృత్తి జిల్లా, కవిలేశ్వరపురం గ్రామ వాస్తవ్యులు శ్రీ కొల్లిపర నాగమ్మగారి కుమారుడు తన్నుకి విద్యాధ్యయనముగా అమెరికాలోని ఓక్లహామా స్టేట్ యూనివర్శిటీ 1.1.67 తేదీన కొలువాయుడి బయలుదేరుతున్నాడు.

హైదరాబాద్‌లో శ్రీ అమోస్ నిరాహార దీక్ష

ఎన్. జి. ఓ. ల వేతనాలు పెంచాలని కోరుతూ

హైదరాబాద్, డిసెంబరు 27— ఎన్. జి. ఓ. ల కోర్కెలను ప్రభుత్వం మన్నించాలని కోరుతూ సెక్రటేరియట్‌కు ఎదురుగా హైదరాబాద్ ఎన్. జి. ఓ. సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఆర్. అమోస్ నేటి నుంచి నిరాహార దీక్ష ప్రారంభించారు.

ఉద్యోగుల కోర్కెలను ప్రభుత్వం మన్నించకుంటే డిసెంబర్ 29వ తేదీన జరపాలని నిర్ణయించిన ప్రదర్శనలు, జనవరి అయిదవ తేదీన "స్టేట్ వర్కుడే" జరపాలని నిర్ణయించిన సంఘం నిరాహార దీక్షకు పూనుకుంటుందని వక్తలు పేర్కొన్నారు.

వారి అయిదు కోర్కెలను అంగీకరించాలని అయన నిరాహార దీక్ష జరుపుతున్నట్లు తెలిపారు. హక్కుల పరిరక్షణ సంఘాన్ని నియమించాలని, క్వార్టర్లు మరమ్మతులు ప్రభుత్వోద్యోగులకు ఇంటి అద్దె భత్యం చెల్లించాలని, వేతన నిర్ణాయక సంఘం నివేదికను తక్షణమే ప్రచురించాలని, కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా కరవు భత్యం మంజూరు చేయాలని కొఠారీ కమిషన్ నివేదికను అమలు జరపాలని కోరుతూ శ్రీ కె. ఆర్. అమోస్ ఈ నిరాహార దీక్ష చేస్తున్నారు.

డిసెంబరు 29 వ తేదీన ప్రదర్శనలను, జనవరి అయిదవ తేదీన "స్టేట్ వర్కుడే"ను జరపాలని నిర్ణయించినట్లుగా ప్రభుత్వానికి ఆంధ్ర వర్కర్స్ ఎన్. జి. ఓ. ల సంఘం ఇదివరకే తెలిపింది.

వేతన నిర్ణాయక సంఘం నివేదికను తక్షణమే ప్రచురించి అమలు జరపాలని, లేకుంటే నూరకి 25 వంతుల వేతనాలను తక్షణమే పెంచాలని తమ సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

వరసరావుపేట: వంతు వేతనదారు, క్రైస్తవ వత గురువు రెవరెండు సి. జి. శాస్త్రి 55 వ జన్మదినోత్సవం 22 వ తేదీన వత తెనపల్లి కాలాలో తుదకు లెలో జరిగింది. పెక్కు సంస్థానాధిపతి అయన స్వాగతవచనాలను సమర్పించారు. శ్రీయుతులు టి. సి. రెడ్డి, జి. దానియేలు, కె. కాశన్నం, ఇజ్రాయేలు తదితరులు ప్రసంగించారు.

మద్రాసులో "నిరాత్రి 12 గంటలకు" చిత్రానికి ప్రారంభోత్సవం చేసిన "పద్మశ్రీ" భానుమతి, అమె కుడివైపున నిర్మాత శ్రీ డి. వెంకటేశ్వరరావు, ఎడమవైపున దర్శకుడు శ్రీ కె.వి.కె. ఆచార్య

క్రీడాభిరామం

డేవిస్ కప్ పోటీ:

డబుల్స్‌లో ఆస్ట్రేలియాపై ఇండియా విజయం

హెల్సింకీ, డిసెంబర్ 27 —

డేవిస్ కప్ ఛాలెంజ్ రౌండ్ డబుల్స్ పోటీలో ఇండియా ఆస్ట్రేలియాపై విజయం సాధించింది.

నేడు జరిగిన ఈ పోటీలో ఇండియా ఆటగాండ్రు రామనాథన్ కృష్ణన్, మహేష్ భూపతి ఆస్ట్రేలియా ఆటగాళ్ళు జాన్ న్యూకోమ్, టాన్‌రోచ్‌లపై 3.1 సెట్లలో గెలుపొందారు.

మొత్తం అయిన నాలుగు సెట్లలో మొదటి రెండు ఆస్ట్రేలియా గెలుపొందగా మిగిలిన మూడు సెట్లలో ఇండియా నెగ్గింది.

సెట్ల వివరాలు: 4.6, 7.5, 6.4, 6.4

విన్న జరిగిన రెండు సింగిల్స్ పోటీలలో ఆస్ట్రేలియా గెలుపొందడంతో ప్రస్తుతం రాత్రి ఇండియాపై 2.1 ఆధిక్యం కలిగి వున్నారు.

దాదాపు రెండు గంటలపాటు జరిగిన ఈ పోటీలో కృష్ణన్, ముఖర్జీల జంట నైపుణ్యంతో అతి ప్రసంద ఉత్తమ జంటగా ప్రశంసలు పొందారు.

ఆస్ట్రేలియా, దేవిస్ కప్ తిరిగి పొందిందంటే ఇంకా ఒక అంచులో నెగ్గవలసి వున్నది.

రిటర్న్ సింగిల్స్ పోటీలు రేపు జరుగుతాయి.

ఇంటర్ యూనివర్శిటీ క్రికెట్ పోటీలు

వెంకటేశ్వరపై మదురై ఆధిక్యం

నాగపూర్, డిసెంబరు 27 — విశ్వ ఇక్కడ జరిగిన దక్షిణమండలం అంతర్ విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీలలో శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీ 89 పరుగులకే అంతా అవుటయ్యారు. మదురై యూనివర్శిటీ వీరికి ప్రతిగా అరు వికెట్ల నష్టానికి 147 పరుగులు సాధించింది.

మదురై యూనివర్శిటీ స్కిప్పర్ శరత్ వెంకటేశ్వర యూనివర్శిటీ వికెట్లు అన్ తీసుకొన్నారు.

మదురై టాస్ గెలిచి, వెంకటేశ్వరను బ్యాట్ చేయమనింది కోరింది.

శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీ ఒక్క పరుగుకే మొదటి వికెట్లు కోల్పోయింది. రెండవ వికెట్లు ఇంట అమరనాథన్, శేషాద్రి 50 పరుగులు సాధించారు. తర్వాత వికెట్లు వేగంగా పడిపోయాయి.

అయితే వికెట్లు ఒక్క పరుగుకూడా లేకుండానే పడిపోయాయి.

బాలుర క్రికెట్ టెస్టుకు ఇండియా జట్టు

అమరనాథ్ నాయకత్వానికి ఎన్నిక

హైదరాబాద్, డిసెంబరు 27— ఆస్ట్రేలియా న్యూజిలాండ్ బాలుర జట్టుపై జనవరి ఒకటవ తేదీ నుంచి ఢిల్లీలో ప్రారంభం కానున్న మూడవ టెస్టులో పాల్గొనే ఇండియా బాలుర జట్టుకు సురీందర్ అమరనాథ్ తిరిగి నాయకత్వం వహిస్తాడు.

ఆస్ట్రేలియా బాలుర జట్టుతో ఇప్పటివరకు జరిగిన రెండు టెస్టు పోటీలు డ్రా అయినవి. ఇంకా మూడు పోటీలు జరుగవలసి వున్నవి.

ఢిల్లీ టెస్టులో తుది 14 మంది సభ్యుల జట్టును ఎన్నిక చేస్తారు.

సురీందర్ అమరనాథ్ (కెప్టెన్) ఎస్. వెంగ్, ఎం. అమర్‌నాథ్ శివాజీ, ఆనంద్ నాయక్, మన్కాడ్, జి. ద్రవిడ్, కె. ఎస్. రూపా పి. కుప్తా కె. కె. హెచ్. ద్రవిడ్, జస్వీందర్ సింగ్, ఎ. జరేసి, అనిల్, రాకేష్ నైపుణ్యం మెచ్చుకోదగింది.

విన్న ఇక్కడ ముగిసిన రెండవ టెస్టు ఇండియా జట్టు చేతికి దొరికిన జయకలను వదలి వేయడం వల్లనే డ్రా అయినది, లేకపోతే ఆస్ట్రేలియా బాలుర జట్టు ఓడిపోయి వుండేవారని పరిశీలకులు వ్యాఖ్యానించారు.

ఆస్ట్రేలియా జట్టు 147 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. ఇండియా అప్పటికి 113 పరుగులతో మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని కలిగి వున్నది. ఇంకా రెండున్నర గంటలు ఆటకూడా వున్నది.

అయితే వాతావరణపరిస్థితి అంతగా వదలడంతో ఆస్ట్రేలియా జట్టు తమ ఇన్నింగ్స్ కాలాన్ని పొడిగించ గలిగింది.

ఆంతేగాక ఎనిమిదవ వికెట్టు జట్టు 41 పరుగులు, 9 వ వికెట్టు జట్టు 56 పరుగులు సాధించడానికి కూడా అవకాశం కలిగిం.

మొత్తంమీద ఆంధ్ర కానడాలకి ఆస్ట్రేలియాకి ఓటమి తప్పడానికి అవకాశం కలిగింది.

అంతర్ రాష్ట్రీయ బ్యాడ్మింటన్ పోటీలు

పురుషుల ఛాంపియన్ షిప్ తిరిగి రైల్వేస్ కైవసం

జయపూర్, డిసెంబర్ 27—ఇక్కడ జరిగిన అంతర్ రాష్ట్రీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలో రైల్వే జట్టు మహారాష్ట్రను 5.0 తో ఓడించి, తిరిగి పురుషుల ఛాంపియన్ షిప్ గెలుచుకొన్నది.

ఫైనల్ ప్రతిభా మహారాష్ట్ర, రైల్వేజట్టుపై 2 1తో ఓడించి శ్రీ ఛాంపియన్ షిప్ గెలుచుకొన్నది శ్రీ ఛాంపియన్ షిప్ కూడా ఇదివరలో రైల్వేస్ వద్దనే వుండేది.

బాలుర ఛాంపియన్ షిప్ పోటీలో ఉత్తర మండలం వరుసగా మహారాష్ట్రను, జమ్మూ కాశ్మీర్ 2.1 తేడాతో ఓడించింది.

నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ఆంధ్రుల ఆధిక్యత

జబల్‌పూర్, డిసెంబరు 27 — మొదటి ఇక్కడ ప్రారంభమైన జాతీయ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలలో నేషనల్ ఛాంపియన్స్ ఆంధ్రప్రదేశ్ అత్యధికంగా ఆడుతూ తిరిగి తన ప్రభుత్వం ఓటబెట్టు కొంటున్నది.

పురుషులలో ఆంధ్ర మద్రాసును 29.14, 29.12 తో ఓడించింది.

ఆంధ్ర శ్రీ జట్టు 29.5 29.8 తేడాతో బొంబాయిని ఓడించింది.

ఆంధ్ర బాలికల్లు మైసూరును 29.16, 29.7 తో ఓడించగా, మద్రాసు హైదరాబాద్‌ను 29.9; 29.8 తో ఓడించాయి.

136 పరుగులకే వెస్ట్ ఇండీస్ ఆలౌట్

గోస్వామి, గుహల బౌలింగ్ ప్రతిభ

ఇండోర్, డిసెంబరు 27— వెస్ట్ ఇండీస్ జట్టు మొట్టమొదటి పాలిగా విన్న కేంద్ర, తూర్పు మండలాల కంబైన్డ్ జట్టు చేతిలో 136 పరుగులకే అంతా అవుటయ్యారు.

దాదాపు మూడు గంటలకు పైగా కొద్దిసేపటిలో వారు అవుట్ కావడానికి గోస్వామి బౌలింగ్ ప్రతిభ కారణమైంది.

విన్న అట ముగిసే సరికి కంబైన్డు జట్టు పాల్గొనవద్దు.

తెలుగు కోస్తాలో ఎరువుల ఫ్యాక్టరీ

60 కోట్ల వ్యయంతో సహకార పద్ధతిలో నిర్మాణానికి అమెరికన్ సంస్థ సన్నద్ధత

తన వాటాగా రాష్ట్రప్రభుత్వం రు. 12 కోట్లకు అంగీకరించినట్టు బందరులో చెన్నారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) బందరు, డిసెంబరు 27—

అమెరికాకు చెందిన ఒక సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో సహకార పద్ధతిపై 60 కోట్ల రూపాయల వ్యయంతో ఎరువుల ఫ్యాక్టరీని సముద్ర తీరానికి దగ్గర బందరులో కాని, కాకినాడలో కాని నిర్మించ నిశ్చయించినది.

సహకారపద్ధతిలో 18కోట్ల రూపాయలను పెట్టుబడి పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా తనవాటాగా అంగీకరించినదని విన్న సాయంత్రం ఇక్కడ జరిగిన వరలో అర్థికశాఖ మంత్రి డాక్టరు మర్రి చెన్నారెడ్డి వెల్లడించారు.

కృష్ణాజిల్లా వాణిజ్యమండలి, జిల్లా పరిషత్తు అధ్యక్షులు, జిల్లా సహకార సంఘం సంయుక్త ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన ఈ సభకు శ్రీ కోలంశెట్టి శ్రీధరరావయ్య అధ్యక్షత వహిస్తూ వాణిజ్య రంగంలో బందరు పట్టణం, బందరు రేవు అభివృద్ధి చెందవలసిన అవసరాలను పేర్కొన్నారు. అందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సహకరించవలసిన అవసరాన్ని విజ్ఞప్తి చేశారు.

శ్రీ జి. వి. గున్నయ్యరెడ్డి ప్రసంగిస్తూ ప్రభుత్వం అమలుజరుపుతున్న విధానాలన్నీ వర్తకులు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలు వస్తు అధికారులు అనుభవిస్తున్న విరుద్ధ విధానాలు వివరించారు. వాణిజ్యరంగంలో అవినీతి, అవసరాలు మిగిలాయని, వీటి బారినుంచి వర్తకులను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వానికి కలదని అయన కోరుతూ, మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు.

మంత్రి శ్రీ చెన్నారెడ్డి ప్రసంగిస్తూ, ప్రభుత్వం వర్తకులను చిన్నచూపు చూస్తున్నదని ఆరోపించడం సత్యదూరమని, వ్యాపారులను అవమానిస్తున్నారనడం కూడా యదార్థం కాదని, ప్రభుత్వ ఉద్దేశం కూడా అది కాదని, ఇక ముందుకూడా అలా జరగదని వివరించారు. ఒక వ్యవస్థలో పెద్ద మార్పులు జరిగే సంధి కాలంలో నేడు ఒక ప్రత్యేక ఆర్థిక వ్యవస్థను నిర్మించుకొంటున్నామనే విషయాన్ని గుర్తించవలసిన, అందాన ప్రయోజనాలకు అవకాశం వుంటుందని అయన చెప్పారు.

అన్యాయం వస్తు కోటాల గురించి మంత్రి ప్రస్తావిస్తూ, పెట్రోలులో టార్పాలిన్ నిలిచే పద్ధతిని రద్దుచేయడం జరిగినదని తెలిపారు. స్వయంక్రమశిక్షణ, నైతిక నియంత్రణ వర్తక వర్గంలో వచ్చినందు కంట్రోళ్ళకో కూడా నవిలేదని అయన వివరించారు.

పశ్చిమ ప్రణాళికా కాలంలో విన్నరేవుల అభివృద్ధికి మూడు కోట్ల రూపాయలను కేటాయించడం జరిగినదని, బందరురేవు అభివృద్ధిపైన రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రభుత్వానికి తెలుపుతానని, బందరు రేవును అన్నివిధాల అభివృద్ధిపరచాలని ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ చెన్నారెడ్డి హర్షధ్వానాలమధ్య పేర్కొన్నారు.

శ్రీ ఆర్. డి. ఎల్. నరసింహమూర్తి వందన సమర్పణం కావించారు.

శ్రీ వెంకటేశ్వర కళా నిలయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, డిసెంబర్ 27—కుమారి గీత శేషాచలం, ఆమె సోదరి కుమారి రేవతీశేషాచలంతో కడపకు 135 తేదీన ఇక్కడ బాల్ హౌజులో కూచిపూడి నాట్యం ప్రదర్శించారు.

వీరి గీత, నాట్యం వల్ల శ్రీ వెంకటేశ్వర కళా నిలయం స్థానవాసులమై వీరు ఈ ప్రదర్శనను ఇచ్చారు.

నాట్యంలో అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిన పద్మశ్రీ శ్రీమతి వైజయంతి మాలా బాలా శ్రీమతి శోభాదేవి వంటి ప్రకారం నెల్లూరు వద్ద తమ సంస్థను ప్రారంభించిన తరువాత జరుగుతున్న ఉత్సవానికి నెల్లూరు జిల్లాకలెక్టరు శ్రీ ఎన్. కె. ము శీనరావు అధ్యక్షత వహించారు.

కుమారి గీత "అర్ధనారీశ్వర" కుమారి రేవతి "ప్రహ్లాద చరితం" నృత్యాలను ప్రదర్శించారు. ఆ తర్వాత కుమారి గీతా ప్రత్యేకంగా కూచిపూడి నాట్యం "రామకలాపం" ను ప్రదర్శించారు.

కుమారి గీతా శేషాచలం కూచిపూడి నాట్యం గురించి శ్రీ ఎ. ఆర్. ఆచార్య వద్ద నేర్చుకున్నారు. ఈ సందర్భంలో శ్రీ ఎ. కోదండ రామిరెడ్డి తమ సోదరి కుమారి "వెంకటేశ్వర కళానిలయం" స్థాపనార్థం చేయుచున్న సేవలను కొనియాడారు. కుమారి మనీత కూడా రామకలాపంలో స్వయం బాగా నటించారు. జిల్లా కలెక్టర్ తన విడుదలనుంచి రు. 250 ల విరాళం ప్రకటించారు.

ధరవరలు

విజయవాడ, డిసెంబర్ 27—

నియ్యం ధరలు

కందిపప్పు (కిలిది) 100 కిగ్రా	76.01
అక్కుపప్పు కొత్తది	65.79

ధాన్యం ధరలు

అక్కుపప్పు 75 కిగ్రా కొత్తది	31.13
కందిపప్పు (కిలిది) కొత్తది	37.19

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తది	349.00
పాతది	429.00
పాలకొల్లులో కొత్తది	330.00
పాతది	430.00
అమలాపురం పాతది	390.00
కొత్తది	320.00

అపరాలు

కందులు 100 కిగ్రా	85.99
మినుములు	105.00
పెసలు	111.33
పెసరపప్పుగూనె	115.00
పెసరపప్పు	137.00
పెసరపప్పు	200.00

బంగారం వెండి

వెండి 1 కిలోగ్రాము	360.00
" 10 గ్రాములు	9.85

హైదరాబాదు ధరవరలు

హైదరాబాద్, డిసెంబర్ 27—

శ్రీ కె. యెల్లప్రకాశ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు తుది వివరంగా వున్నాయి (కోడ్ నెం. 4000).

(ధరలు 100 కె. జి. లకు)

వరుసు	120.00	130.00
కందులు	80.00	85.00
ఎర్రకందులు	70.00	72.00
పెసలు	108.00	110.00
మినుములు	140.00	140.00
శనగలు	155.00	277.00
పల్లీ పలుకులు	68.00	70.00
పల్లీలు	80.00	90.00
శెనగలు	60.00	65.00
బియ్యం	93.00	335.00
బియ్యపు పప్పు	125.00	175.00
ధనియాలు	40.00	55.00
జీలకర్ర	130.00	132.00
పసుపు (కొత్తది)	190.00	240.00
వ్రత్తిగింజలు	60.00	72.00
పెద్ద కందిపప్పు	112.00	114.00
చిన్న కందిపప్పు	100.00	106.00
పిరికిపప్పు	112.00	120.00
పెసరపప్పు	145.00	70.00
ఇలాచీకాయలు	1 0.00	25.00
ఇలాచి పచ్చకాయలు (పెద్దవి)	210.00	320.00
ఇలాచి పచ్చకాయలు (చిన్నవి)	1 0.00	160.00
పచ్చకర్పూరం	41.00	41.25
అమృతాలు	150.00	155.00
మిరపపప్పు	83.00	137.00
పెసరపప్పు	147.00	149.00
పచ్చకు మూలి	41.00	—
గోధుమలు	135.00	150.00
సన్న గోధుమలు	105.00	110.00

టెలిగ్రాఫ్ ఉద్యోగుల సంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 27— టెలిగ్రాఫ్ ఉద్యోగుల వేతనాల పెరుగుదలకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొని రావడానికై నేటి అర్ధరాత్రినుంచి నిరవధిక సమ్మెకు పిలుపు నివ్వాలని అఖిలభారత టెలిగ్రాఫ్ ఉద్యోగుల సంఘం ఉద్యోగులకు విజ్ఞప్తి చేసింది.

తంతి తపాలాశాఖ అధ్యక్షులు ఇటీవల టెలిగ్రాఫ్ వర్క్‌షాపుల పునర్వ్యవస్థీకరణ గురించి చేసిన ప్రకటన తప్పిన్చు తుదకడమేనని, 1964 కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి చేసిన సహాయాన్ని తిరిగి చెప్పడమేనని ఈ సంఘం ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

నిబంధనల ప్రకారం పనిచేయడం అనే ఉద్యమంతో సహకరించకుండా తమ కాలక్షేపక్రమ కొండి చేపట్టామని ప్రతిజ్ఞ చేసి పట్టుగా దేశం నలుమూలల నుంచి అనేక మంది టెలిగ్రాఫ్ ఉద్యోగుల నుంచి లెక్కలేనన్ని టెలిగ్రాము లందినట్టుగా తంతి తపాలాశాఖ డైరెక్టర్ జనరల్ అధికార ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

వార్తా సౌకర్యాల నిర్వహణకై 4,500 మంది టెలిగ్రాఫ్ గుమాస్తాలలో ఎక్కువ మంది ప్రభుత్వానికి సహకార మందించగల అవకాశం వుందని అధికార ప్రతినిధి వివరించారు. టెలిగ్రాఫ్ సమస్యలు పరిష్కరించబడుతుంటే తరువాతనే తంతి తపాలాశాఖ సమ్మె చేయడానికి ప్రధాన కారణం కాగలదు అ ప్రతినిధి వివరించారు. టెలిగ్రాఫ్ సమ్మెలు హోదాపెంచడమనే సూత్రానికి తంతి తపాలాశాఖ ఉద్యోగుల జాతీయసంస్థ సహకారంకూడా లభించడంలేదని అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

టెలిగ్రాఫ్ సమ్మెలు, టెలిఫోను ఆపరేటర్లు గుమస్తాలు, ఆర్. ఎం. ఎస్. పార్సల్ హోదాలో సమానంగా ప్రకటన, ద్వితీయ వేతన నిర్ణయక సమీక్ష పరిగణించాయని అయన పేర్కొన్నారు.

శ్రీ సంజీవరెడ్డి హిందూపురం రాక

ప్రముఖులతో మంతనాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హిందూపురం, డిసెంబరు 27—ఈ నెల 22వ తేదీ రాత్రి కేంద్ర మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అనంతపురం జిల్లాలోని పెనుకొండ నుంచి కారులో హిందూపురం వచ్చారు. మరుసటి రోజు ఉదయం శ్రీ కల్లూరు సుబ్బారావు, శ్రీ కట్టా లక్ష్మీనారాయణయ్య తదితర పట్టణ ప్రముఖులు, కలూరా నాయకులు కలుసుకొని అసెంబ్లీ ఎన్నికలలో హిందూపురం కాంగ్రెస్ అభ్యర్థి విషయంలో వారి అభిప్రాయాలను సేకరించారు.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులైన కాలూరి నాయకుడు, అభ్యర్థుల విజయాభిప్రాయంతో ఒక పేరును సూచించవలసిందిగా, ఆ పేరును తాను కేంద్ర ఎన్నికల సంఘానికి సిఫారసు చేయగలనని శ్రీ సంజీవరెడ్డి సూచించారు.

శ్రీ సంజీవరెడ్డి నెంటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, కాపు సంఘపు అధ్యక్షులు శ్రీ ఎ. తిప్పారెడ్డి, జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ తటమెల రామచంద్రారెడ్డి, పరిషత్ కాపు అధ్యక్షులు శ్రీమతి బి. లక్ష్మీదేవి పార్లమెంటు అధ్యక్షులు శ్రీ బి. అంజనప్ప, పార్లమెంటు మాజీ అధ్యక్షులు శ్రీ జె.పి. నాగిరెడ్డి అధ్యక్షులు వచ్చారు.

స్వంత నియోజకవర్గంలో శ్రీ బి. ఎస్. మూర్తి పర్యటన

కాళోజు, డిసెంబరు 27— కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ బి. యస్ మూర్తి తన స్వంత నియోజకవర్గంలో మొన్న పర్యటనలోనే, పరిధిలోని స్థానిక వ్యక్తిగత విలేకరులతో గోష్ఠి జరుపుతూ తాను జనరల్ ఎన్నికలలో తమ నియోజకవర్గంలోని కాపువర్గం, పార్లమెంటు స్థానాలలో ఇతర మెజారిటీతో కాంగ్రెసు గెలవగలదన్నాడు. కాంగ్రెసు పంపకంచేసిన అన్ని వర్గాలు వర్గ రహితమైన సమైక్యతతో, కాంగ్రెసు విజయమే ధ్యేయంగా ప్రత్యర్థులను పరాస్తు చేయగలవని తమ ప్రగాఢ విశ్వాసాన్ని అయన వ్యక్తపరచారు.

కోయిసీమలో ప్రభుత్వం ఎన్నో గృహనిర్మాణాలు అమలుజరిపి చెప్పుకోతగిన ప్రగతి సాధించిందని ఇంకా చేయవలసినదే కలదని అయన అన్నారు.

రాజోలు అసెంబ్లీ

కాకినాడ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వైశాల గణేశ్వరావు ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ముందుగా ఎన్నో గ్రామాలు వర్యటనచేసి కాంగ్రెసు కార్యకర్తలను, ప్రముఖులను పలకరించారు. కాంగ్రెసు విజయానికై ప్రతి గ్రామంలోను ఎన్నికల కమిటీలను నెలకొల్పే కార్యక్రమాన్ని వీరు చేపట్టారు.

నరసరావుపేట

నరసరావుపేట, డిసెంబర్ 27— మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పోటీ చేస్తున్న నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెసు పార్టీ ఎన్నికల ప్రచారం ప్రారంభమైనది. ప్రథమంగా ఇక్కడికి సమీపమైన దూసీకల మానవపాడు మొన్న బహిరంగసభ జరిగింది. సభకు ప్రెసిడెంటు శ్రీ కె. వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నియోజకవర్గానికి కొత్తవారేనని నిజాన్ని చేస్తూ శ్రీయుతులు రాచకొండ పూర్ణానందం టి. కామకోటయ్య, చౌదరి, ఎన్. కోటిరెడ్డి, టి. అప్పిరెడ్డి ప్రసంగించారు. అధ్యక్షత వహించిన శ్రీ కాసు వెంకటరెడ్డి కాంగ్రెసు ప్రభుత్వం దేశానికి చేసిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో రిపబ్లికన్ పార్టీ పోటీ వివరాలు

ఏలూరు, డిసెంబర్ 27— వచ్చే ఎన్నికలలో పశ్చిమ గోదావరి జిల్లాలోని దెందులూరు పాలకొల్లు, అచంట, కొవ్వూరు తదితర నియోజకవర్గాలలో తమ అభ్యర్థులను నిలబడుతారని రిపబ్లికన్ పార్టీ వెల్లడించింది. పట్టు ఆంధ్రప్రదేశ్ రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు శ్రీ బావా పరమేశ్వరరావు నేడు ప్రకటించారు.

అవినీతి నిర్మూలనకు స్త్రీలు ప్రేరణ

అవసరమని కర్నూలులో మంత్రి సదాలక్ష్మి అభిప్రాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, డిసెంబరు 27 — "దేశంలో పరకట్నాలు, అవినీతి, అంతగొంతితనం తగ్గుతుగొంటే పోతాయి" అని రాష్ట్ర మహిళా సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి మొన్న ఇక్కడి అనాథ శరణాలయం భవనానికి శంకుస్థాపనచేస్తూ అభిప్రాయపడింది.

శ్రీమతి సదాలక్ష్మి మాట్లాడుతూ, "స్త్రీలు తమ కుటుంబాలకు పరకట్నాలివ్వడం చెప్పలేనన్నారు ఉద్యోగం భార్యలు కట్టికుంటిమి తమ కోర్కెలను భర్తలను తీర్చమని అడిగినప్పుడే వారు అవినీతి పాల్పడి, సంపాదించి తీరవలసి వస్తున్నదని ఆమెతమ అభిప్రాయం వెలిబుచ్చారు.

స్త్రీలు తమ వివాహాలను పరస్పరంగా, ధైర్యంగా ఎదుర్కొనడానికి ప్రయత్నించినప్పుడే స్త్రీ కార్యక్రమాలు సంపేరకాయి అని శ్రీమతి సదాలక్ష్మి తెలిపారు.

రోటరీ క్లబ్బులో మహిళా సంక్షేమ శాఖాధికారిణి ప్రసంగం

కర్నూలు, డిసెంబరు 27 — "స్త్రీశక్తి ఉదయ శాఖ ద్వారా మహిళా సంక్షేమం కలుగుతున్నప్పటికి పురుషులు వరకట్నాలు వున్నప్పుడే స్త్రీలు తమ సమస్యలు పరిష్కారమవుతాయి" అని రాష్ట్ర మహిళా సంక్షేమ శాఖాధికారిణి శ్రీమతి శ్రీపాద సీతామహాలక్ష్మి మొన్న పట్టణ రోటరీ క్లబ్బులో ప్రసంగిస్తూ అభిప్రాయపడింది.

స్త్రీలు సాంఘికంగా ముందుకు రావలసి వచ్చినదనే కొన్ని సందర్భాలలో పురుషులు వారికి అడ్డుతగులుతున్నారని ఆమె ఆరోపించారు.

సమావేశానికి ప్రెసిడెంటు శ్రీ మేడా రాజ్యలక్ష్మూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ పేలాల కొండయ్య మొన్నటితిని పరిచయం చేశారు. కార్యదర్శి శ్రీ కె. సుబ్రహ్మణ్యం రోటరీ క్లబ్బు కార్యక్రమాలను వివరించారు. శ్రీ బి. ఎం. మద్ద వందన సమర్పణం చేశారు.

అప్పిలు బ్యాంకుకు కతోధికి సౌకర్యాలు

భీమవరంలో శ్రీ టి. సాలా వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, డిసెంబర్ 27— స్థానిక అర్బన్ బ్యాంకు కార్యనిర్వాహకవర్గంవారు మొన్న ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తూ హైదరాబాదులోని రిజర్వుబ్యాంకు అసిస్టెంటు గవర్నర్ శ్రీ వి. సి. టి.